# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 03, ఫిబ్రవరి 2026 16 పేజీలు




## మున్సిపల్ ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

-చిన్న తప్పులకు కూడా తావివ్వద్దు..

-ఎన్నికల సిబ్బందికి రాహుల్ శర్మ

16లో...

# వన జాతర జగడంపై.. సిఎంఓ ఆరా

## వీవీఐపీ వాహనాల రాకతోనే జనజాతరలో ట్రాఫికర్..

- పొలిటికల్ స్టంట్‌లతోనే జాతర ఫెయిల్ అని ప్రతిపక్షాల ప్రచారం.
- ప్లాస్టిక్ రహిత నినాదాలు ఉట్టివే అన్న జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- ఎక్కడ పడితే అక్కడ ఫ్లెక్సీలు కట్టారని కల్వకుంట్ల కవిత కామెంట్..
- జాతరపై కుట్రలు సహించబోమని మంత్రి సీతక్క స్ట్రాంగ్ వార్నింగ్


ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త

భక్తుల గుండెల్లో కొలువైన వనదేవతల జాతరలో ఈ ఏడాది మాత్రం వీవీఐపీల రాకతో సామాన్య భక్తునికి దర్శనం కష్టమైందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల ఘటనలపై సిఎంవో ఆరా తీస్తున్నట్టు సమాచారం."వీవీఐపీ"ల వలలో మేడారం.. అని ప్రభాత వార్త వివరణాత్మకంగా ఇచ్చిన కథనంపై ఇప్పటికే జిల్లా అధికార యంత్రాంగంతో పాటు,మంత్రి సీతక్క కూడా వీవీఐపీ,విఐపి వాహనాల రాకతోనే జనజాతరలో ట్రాఫికర్ జరిగిందని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.పొలిటికల్ స్టంట్ ల తోనే జాతర ఫెయిల్ అని ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంపై మంత్రి ఘాటుగా స్పందించారు.జాతరపై కుట్రలు సహించబోమని మంత్రి సీతక్క స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.



2లో..



# అమ్మకానికి ప్రభుత్వ ప్లాట్‌లు.. రెడీ

- కయ్యం పెట్టి ప్రభుత్వ భూమికి స్కెచ్
- పెద్దల అండదండలతో గుడిసెలు కూల్చివేత
- భయభ్రాంతులకు గురి చేసి బేరం కుదుర్చారు
- 15 సంవత్సరాల కలను కుప్ప కూల్చారు
- రియల్టర్ అండగా నమ్ముకున్న పెద్దమనుషులు

వరంగల్ సిటి, ప్రభాతవార్త

నిల్వ నీడ కోసం సరిగ్గా పది హేను సంవత్సరాల క్రితం గుడిసేల కోసం ఏకమై మొదలెట్టిన పోరాటం ఆవిరి కాబోతోంది. రాత్రి పగలు అంటూ తేడా లేకుండా నివాస యోగ్యమైన స్థలంగా ఏర్పరుచుకుని జీవనం సాగిస్తున్నారు. ఏలాంటి ఆదారం లేని పేదలకు ప్రభుత్వ స్థలం దిక్కు అనుకుని గూడు నిర్మించుకుని జీవనం కొనసాగిస్తున్నారు.

2లో..



16లో...

## సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు

- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ




# వనజాతర జగడంపై సిఎంవో ఆరా...

## మొదటి పేజీ తరువాయి..

**వీవీఐపీ-వీఐపీ పాసులు అన్యుల చేతుల్లోకి**

వీవీఐపీ సంస్కృతే జాతరకి శత్రువుగా మారిందని ఆరోపణలకి జాతరలో జరిగిన అనేక సంఘటనలు ప్రత్యక్ష సాక్షాలుగా నిలుస్తున్నాయి. సమ్మక్క తల్లి వచ్చినప్పుడు.. మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతల రాకపోకలతో మేడారంలో సామాన్య భక్తుడు అనేక ఇబ్బందులకు లోనయ్యారు. వీవీఐపీ పాసుల హవాల మధ్య సామాన్య భక్తుడు వనదేవతల దర్శనానికి దూరమయ్యాడు. మంత్రి సీతక్క ఆలోచనలకు భిన్నంగా వీవీఐపీ-వీఐపీ పాసులు అన్యుల చేతులు మారాయని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లిక్కర్ సిండికేట్లు,బెల్ట్ షాపుల నిర్వాహకులకి,పశువుల అక్రమ రవాణా ముఠాలకి వీవీఐపీ పాసులు అందినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదే ట్రాఫిక్ అదుపు తప్పడానికి ప్రధాన కారణమన్న ఆరోపణలు సైతం తేలికగా కొట్టిపారేయలేం.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఆర్టీసీ ఎప్పుడు కూడా ఫెయిల్ అయిన చరిత్ర లేదు. సుశిక్షితులైన ఉద్యోగులతో చక్కని సమయపాలనతో ఆర్టీసీ ఎప్పుడు కూడా ప్రజల సేవలకు ముందే ఉంది...

**ప్లాస్టిక్ రహిత నినాదాలు ఉట్టివే...**

**ఎక్కడ పడితే అక్కడ ఫ్లెక్సీలు కట్టారు..**

**కల్వకుంట్ల కవిత కామెంట్..**

వనదేవతల దర్శనానికి వచ్చిన జాగృతి సంస్థ వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం లేపాయి. ప్లాస్టిక్ రహిత తెలంగాణ" అని మాటలు చెప్తున్న పెద్దలు మేడారంలో మాత్రం ఎక్కడ చూసినా ఫ్లెక్సీల మోతనే " అని చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రకంపనలకి తెర లేపాయి. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత జాతర, భక్తులకు మెరుగైన సౌకర్యాలని మంత్రి ఇచ్చిన ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యా యనే ఆరోపణలు అనేక ఉన్నాయి. క్షేత్రస్థాయిలో ఈ నిరక్ష్యమే ఆదేశాలకు నిప్పు పెట్టిన పరిస్థితి ఏర్పడిందన్నది భక్తుల ఆవేదన..

**జాతరపై కుట్రలు సహించబోమన్న మంత్రి సీతక్క**

**కేటీఆర్ దురహంకారం తగ్గించుకో**

**ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగిన మంత్రి సీతక్క**

శుక్రవారం సాయంత్రం భారీగా వీఐపీ వాహనాలు రావడంతో కొంతసేపు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని, అవి బస్సులు లేకపోవడం వల్ల కాదని తెలిపారు. గత జాతరలతో పోలిస్తే ఈసారి ట్రాఫిక్ సమస్యలు చాలా వరకు తగ్గాయని పేర్కొన్నారు. కొంతమంది వీఐపీలు వందలాది మందితో, అనేక వాహనాలతో రావడం వల్లే సమస్యలు తలెత్తాయని స్పష్టం చేశారు.ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ప్రతిపక్షాలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.సమ్మక్క–సారలమ్మ మహాజాతర ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో కొంతమంది రాజకీయ పార్టీలు, కొన్ని మీడియా సంస్థలు, మరికొందరు స్వాములు కావాలనే తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారని మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మేడారం జాతర నిర్వహణలో భాగంగా వారం రోజుల పాటు తాము 24 గంటలూ అక్కడే ఉండి పనిచేశామని, కోట్లాది మంది భక్తులు సుఖశాంతులతో వనదేవతల దర్శనం చేసుకున్నారని స్పష్టం చేశారు. జాతర విజయవంతానికి సహకరించిన ములుగు జిల్లా మీడియా సోదరులకు, అధికారులు, పోలీసులు, పారిశుధ్య సిబ్బందికి మంత్రి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.గుడి నిర్మాణం ప్రారంభమైన నాటి నుంచే ఆదివాసీ విశ్వాసాలకు వ్యతిరేకమంటూ కావాలనే తప్పుడు ప్రచారాలు సాగుతున్నాయని మండిపడ్డారు. గుడిలో చేసిన ప్రతి మార్పు పూజారుల ఆమోదంతో, ఎండోమెంట్ కమిషనర్ అనుమతితోనే జరిగిందని స్పష్టం చేశారు. అయినా సమ్మక్క గద్దెల వద్ద కూడా రాజకీయాలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు.వ్యక్తిగత భూముల్లో జరిగిన చిన్న వ్యాపారాలను కూడా దందాలుగా చిత్రీకరించడం కుట్రపూరిత చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వ భూముల్లో అక్రమాలు జరిగితే తామే పూర్తి బాధ్యత వహిస్తామని తెలిపారు. జాతరలో ప్రమాదాలు, ప్రాణనష్టం జరుగుతాయని యూట్యూబ్‌లు, టీవీ ఛానళ్లలో సాగించిన ప్రచారం పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు.ఈసారి మాస్‌తో పాటు క్లాస్, సూపర్‌క్లాస్ భక్తులు కూడా పెద్ద ఎత్తున రావడం కొందరికి జీర్ణించుకోలేక నెగటివ్ నరేటివ్‌ను సృష్టిస్తున్నారని విమర్శించారు. రాజకీయాలపై మాట్లాడొచ్చుగానీ, దేవతలను, జాతరను కించపరచడం సహించబోమని స్పష్టం చేశారు.జాతర నిర్వహణలో 13 వేల మంది పోలీసులు, 40 రోజుల పాటు జిల్లా యంత్రాంగం సేవలందించిందని తెలిపారు. తాగునీటి ట్యాంకులు, చలివేంద్రాలు, టాయిలెట్లు, షెడ్లు, తల్లులు–పిల్లల కోసం ప్రత్యేక గదులు ఏర్పాటు చేశామని వివరించారు. చిన్నచిన్న లోపాలు ఉంటే భవిష్యత్తులో సరిదిద్దుకుంటామని చెప్పారు. సమ్మక్క–సారలమ్మలు అన్ని కులాలు, అన్ని మతాలు నమ్మే ప్రకృతి దేవతలని, వారి కీర్తిని తగ్గించే కుట్రలను తక్షణమే మానుకోవాలని మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు.భక్తుల విశ్వాసాన్ని కాపాడటమే తమ బాధ్యతని స్పష్టంగా వెల్లడించారు.మేడారంలో శాశ్వత అభివృద్ధి, గద్దెల విస్తీర్ణానికి 251 కోట్లతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించిన వనజాతరపై పడిన ఈ మచ్చ చరిత్రలో చెరిగిపోని మచ్చగా మిగిలిపోకూడదని సీఎంవో ప్రభాతవార్త కథనాలపై ఆరా తీస్తున్నట్టు సమాచారం.కేవలం ప్రక్రియగా కాకుండా శాఖల అధికారుల బాధ్యత నిర్ధారణ దాకా వెళ్లాల్సిందే.లేకపోతే సమస్య మూలాలు దొరకవు.మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో అన్నీ తానై దగ్గరుండి వ్యవహరించి కేవలం వంద రోజులలోనే పూజారులు, ఎండోమెంట్ అధికారుల సూచనలతోనే ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ,మూలవాసులు చరిత్రకు నిలువెత్తు ప్రతిరూపంలా వనదేవతల సన్నిధిలో ఠీవిగా నిలుచున్న రాతి శిల్పాలే సీతక్క కృషికి నిదర్శనం.ఒక కఠోర దీక్షలా మేడారం పునర్నిర్మాణంలో మంత్రి సీతక్క పాలుపంచుకున్నా.. ఇంతటి దుమారం లేగడంలో అంతర్యం ఏమిటనేది సామాన్యుల ప్రశ్న.



# ప్రజా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

ప్రజల దరఖాస్తులను అధికారులు ప్రాధాన్యత నిచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం నుండి డి. సుజాత ఉపాధి కొరకు స్వీపర్ పోస్ట్ ఇప్పించగలందులకు దరఖాస్తు చేయగా, జిల్లా ఉపాధికల్పన అధికారిని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామం నుండి గ్రామస్థులు, గ్రామంలోని ప్రభుత్వ భూమి ఆక్రమణ కాకుండా చర్యలకు దరఖాస్తు సమర్పించగా, సత్తుపల్లి తహసీల్దార్ నకు విచారణ చేసి, చర్యలు చేపట్టాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.స్థానిక పంపింగ్ వెల్ రోడ్ నుండి పిడకల రాంబాయి, తనకు ఇల్లు లేదని, డబల్ బెడ్ రూం ఇల్లు కేటాయించుటకు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.వైరా పట్టణం నుండి ఎస్కె. గాలిబి, తనకు స్థలం ఉందని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కు దరఖాస్తు సమర్పించగా, హౌజింగ్ పిడి ని తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.తిరుమలాయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామం నుండి పి. వెంకటమ్మ, తన భర్త ఎల్లయ్య జూన్, 2023 లో మరణించారని, తనకు ప్రభుత్వం నుండి వితంతు పెన్షన్ మంజూరుకు దరఖాస్తు సమర్పించగా, డిఆర్డీవో కు తగుచర్యకై కలెక్టర్ ఆదేశించారు.అనంతరం వివిధ శాఖల్లో పనిచేసి 31 జనవరి న పదవీ విరమణ చెందిన 7 గురు అధికారులు, సిబ్బందిని కలెక్టర్ సన్మానించి, వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకానికి ప్రభుత్వ ప్లాట్స్ రెడీ

## మొదటి పేజీ తరువాయి..

రియల్టర్ల రూపంలో గద్దల్లా వచ్చి తన్నుకు పోడానికి అండగా నిలబడ్డ పెద్దలు ఆత్మాభిమానం చంపుకొని రియల్టర్ కు అండగా నిలబడ్డారు. ప్రభుత్వ స్థలంలోని గుడిసేలను అమ్ముకునేందుకు కయ్యం పుట్టించి విభజించి ప్రభుత్వ గుడిసేలకు బేరం కుదిర్చి విక్రయాలకు సిద్ధం అయ్యారు. ప్రభుత్వ స్థలంలోని ప్లాట్స్ ను అమ్ముకున్నారా అమ్ముకునేటట్టు చేశారా అనే విషయంపై చిక్కుముడి ఏర్పడింది.

**ప్రభుత్వ స్థలంలో గుడిసేలు**

వరంగల్ నగరంలో వేలాది గుడిసేలు ప్రభుత్వ స్థలంలో వెలసిన సంగతి ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. అలా వెలిసిన గుడిసేల శ్రమ వెనుక కమ్యూనిస్టుల, ప్రజాస్వామిక వాదుల, పెద్దల సహకారం ఉన్నదనేది జగమెరిగిన



సత్యం. నాటికి నేటికి ఎంతో మంది పేదలకు ఉండడానికి నిల్వ నీడ లేని పరిస్థితుల్లో భూ పోరాటాలకు పూనుకొని, కాసింత ప్రభుత్వ స్థలం సంపాదించు కోవడానికి భూ పోరాటాలు సాగిస్తూనే ఉన్నారు. అలాంటి భూ పోరాటంలో భాగంగా వెలసిందే పోగుల ఆగయ్య నగర్. సరిగ్గా 2011 ఫిబ్రవరి2 న మొదలైన గుడిసే వాసులు పోరాటం నేటితో దాదాపు పది హేను సంవత్సరాలు దాటింది. అండగా నిలబడి ఐక్యం చేసిన పెద్దలు తమ దారి తాము చూసుకోవడంతో అర్థం కాని పరిస్థితులను మేము అంచనా వేయలేక పోయామని బాధితులు అంటున్నారు. గుడిసెల మధ్య లేని పోని ఆంక్షలు విధించి ఆశలపై నీళ్ళు చల్లారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రికి రాత్రే రియల్టర్ కొంత మంది పెద్దలను తన వైపు తిప్పుకొని గుడిసేలను కూల్చి వేయడం జరిగిందని బాధితులు మొరపెట్టుకుంటున్నారు. కావాలనే కొంత మంది గుడిసెల్లో కయ్యం పుట్టించి భయభ్రాంతులకు గురి చేసి పైసల ఆశా చూపి ఒక్కొ గుడిసెకు లక్షల్లో బేరసారాలు కుదుర్చుకొని ప్రభుత్వ స్థలమైన గుడిసే ప్లాట్స్ ను స్వాధీనం చేసుకున్నారు. మిగిలిన కొంత మంది ససేమిరా అనడంతో బేరాలకు రాయబారం చేస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు.

ఇలాంటి ప్రభుత్వ స్థలం నివాసం ఉండటానికి తప్ప అమ్ముకోవడానికి కాదని అండగా ఉన్న పెద్దలు, రియల్టర్ కు తెలిసినా ఏలా కొనుగోలు చేశారనేది పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతంపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి ఏలాంటి చర్యలు చేపడుతారని నగర ప్రజలు వేచి చూడాల్సిందే అంటున్నారు.

# ఏసీబీకి చిక్కిన తూనికల ,కొలతల శాఖ అధికారి ప్రవీణ్ కుమార్

**ప్రభాతవార్త ప్రతినిధి,ఖమ్మం :**



ఖమ్మం జిల్లా తూనికల ,కొలతల శాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న బక్కూరి ప్రవీణ్ కుమార్ రూ .5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. సోమవారం సాయంత్రం ఖమ్మం రేంజియన్ డిఎస్పి వై రమేష్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలో వే బ్రిడ్జి ధ్రువీకరణ పత్రం జారీ చేసేందుకు తూనికల కొలతల ఏజెంట్ ను రూ.10 వేలు లంచంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సదరు ఏజెంట్ తూనికల కొలతల అధికారికి లంచం ఇవ్వడం ఇష్టం లేకపోవడంతో ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఈ క్రమంలో పక్కా ప్రణాళికతో తూనికల,కొలతల అధికారి జిల్లా కార్యాలయంలో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం రూ.5 వేలు లంచంగా స్వీకరిస్తున్న క్రమంలో ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. నిందితునిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. న్యాయస్థానం ముందు హాజరు పరిచి జైలుకు తరలిస్తున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలి



దుగ్గొండి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలా చేయాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బీపీ, షుగర్, రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గర్భిణీస్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. పుట్టిన పసిపాపకు గంటలోపు మురిపాలు పట్టించాలన్నారు. చిన్నపిల్లలకు తప్పకుండా టీకాలు వేయిస్తే ఎలాంటి వ్యాదులు దరిచేరవన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, మందులు, రవాణా సౌకర్యం అందుతుందన్నారు. బీపీ, షుగర్, క్యాన్సర్ వ్యాదుల సర్వే చేయాలన్నారు. సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, హెచ్‌ఈవో సాంబయ్య, నర్సింగ్ ఆఫీసర్ సబిత, జ్యోతి, ఎల్టీ స్వప్న, ఫార్మసిస్టు ఆఫీసర్ విజయలక్ష్మి, హెచ్‌వీ సంధ్యారాణి, ఏఎన్‌ఎంలు బుజ్జమ్మ, కోమల, ప్రభావతి, రజిత, సరిత, హెల్త్ అసిస్టెంట్ సాయికుమార్, ఆశా కార్యకర్తలు నిర్మల, పల్లె రాధిక, ఉల్లేరావు జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పగడాల వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్ది



ఖానాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

మండలంలోని ధర్మారావుపేట శ్రీ స్వయంభు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ పగడాల వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డిని ఆలయ కమిటీ చైర్మన్, ధర్మారావుపేట సర్పంచ్ వెంకన్న కమిటీ సభ్యులు ఆహ్వానించగా సోమవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైరనమన్ రామస్వామినాయక్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, కొడ్తిమాట్ తండా సర్పంచ్ లకావత్ వసంత ప్రవీణ్, నాజీతండా సర్పంచ్ బాదావత్ జ్యోతిబాలకృష్ణ, భద్రుతండా సర్పంచ్ బానోతు వీరన్నలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జడ్పీ ఫ్లోర్‌లీడర్

దుగ్గొండి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



నాచినపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ పెండ్యాల మమత తల్లి బోగీ యాకమ్మ ప్రస్తుత సర్పంచ్ పెండ్యాల రాజు అత్త ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను స్వగృహం కాజీపేటలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ ఛైర్మెన్ ఆకుల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు, దుగ్గొండి మండల సర్పంచ్ లు శెంకశి కమలాకర్, బొమ్మగాని వెంకటేశ్వర్లు, నాయకులు వంగేటి అశోక్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సమ్మక్క సారలమ్మ హుండీ ఆదాయం

### రూ.7.14లక్షలు- 20గ్రాముల వెండి



చిల్పూర్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :




చిల్పూరు మండలం సమ్మక్క సారలమ్మ మినీ మేడారం హుండీ ఆదాయం మండలంలోని లింగంపల్లి మేడారం జాతరహుండీ లెక్కింపు సోమవారం రైతువేదికలో ఆలయ ఇన్‌చార్జి వంశీ, జాతర కమిటీచైర్మన్ కండ్లకోళ్ల శ్రీనివాస్, చిల్పూర్ ఎస్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా హుండీ లెక్కింపులో రూ.7లక్షల 14వేల 520ఆదాయం లభించగా 20తులాల వెండి వచ్చినట్లు ఆలయ ఇన్‌చార్జి ఈవో వంశీ, జాతర కమిటీచైర్మన్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో కమిటీ వైస్‌చైర్మన్ రావులపల్లి వెంకటేశ్వర్లు, మాటూరి శ్రీనివాస్, వేముల వెంకటేశ్వర్లు, మోతె శ్రీనివాస్, కండకోళ్ల బాలరాజు పాల్గొన్నారు.

# పరీక్షలంటే విద్యార్థులు భయపడవద్దు

### - జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

రఘునాథపల్లి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలకేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను జనగామ జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమారో సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులతో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి 10వ తరగేతి వార్షిక పరీక్షలు అంటే భయపడవద్దని వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. ఇప్పటివరకు ఉన్న సమయంలో అన్ని సబ్జెక్టుని ప్రిపరేషన్ అవ్వాలని సబ్జెక్టులలో ఏమైనా భయం ఉంటే సబ్జెక్టు టీచర్లకు తెలిపి నివృత్తి చేసుకోవాలని, మంచిగా ప్రిప్టేర్ అయి అందరూ



పాస్‌కావాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులందరూ ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ విజయవస్తు ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు అందించిన స్టడీ మెటీరియల్ను సబ్జెక్టు వైస్ ప్రిపరేషన్ చేయాలన్నారు. పాఠశాలలో జరుగుతున్న ఉన్నత పాఠశాల గణిత సబ్జెక్టు కాంప్లెక్స్ సమావేశాన్ని సందర్శించి మీటింగ్‌ను ఎజెండా ప్రకారం జరుగుతున్న విషయాలపై ఉపాధ్యాయులతో ముఖాముఖి చర్చించి ప్రతీగణిత ఉపాధ్యాయుడు విద్యార్థులలో చతుర్విధ ప్రక్రియలు కచ్చితంగా రావాలని గణిత ఉపాధ్యాయులకు సూచించారు. కాంప్లెక్స్ సమావేశంలో ఐడియా ఆఫ్ షేరింగ్ హార్డ్ టు ఈజీగా సబ్జెక్టు బోధన ఉండేవిధంగా చర్చించుకొని సబ్జెక్టు సమస్యలను నివృత్తి చేసుకొని తరగతి గదిలో అమలు చేయాలని గణిత ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి ఏ. రఘునందన్ రెడ్డి, పాఠశాల ఇన్‌చార్జి హెడ్మాస్టర్ బి.నాగభూషణం, సిఆర్పి కనకయ్య, గణిత కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ సారాబు శ్రీనివాస్, ఆర్పీ అంకం రవీందర్, మండలంలోని గణిత ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు అందచేత

బచ్చన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :






బచ్చన్నపేట మండలస్థాయి సీఎం కప్ క్రీడోత్సవాలలో భాగంగా వివిధ క్రీడలలో గెలుపొందున క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఇండోర్ గేమ్స్ లలో చెస్‌గేమ్‌లో బాలుర విభాగంలో బోనకొల్లూరుకు చెందిన శ్రీమన్నారాయణ మొదటి బహుమతి గెలుపొందగా, పడమటి కేశపూర్ గ్రామానికి చెందిన రమాకాంత్ రెండో బహుమతి గెలుపొందారు. చెస్ గేమ్ బాలికల విభాగంలో కస్తూర్బా గాంధీబాలికల పాఠశాల బచ్చన్నపేట చెందిన నవ్య మొదటి బహుమతి సాధించగా పడమటికేశపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి రెండో బహుమతి గెలుపొందింది. కబడ్డీలో బాలురు విభాగంలో బచ్చన్నపేట మోడల్ స్కూల్‌చెందిన బృందం మొదటి బహుమతి సాధించగా కట్కూరు గ్రామానికి చెందిన కబడ్డీ బృందం రెండో బహుమతి సాధించారు. బాలికల కబడ్డీ విభాగంలో బచ్చన్నపేట మోడల్‌స్కూల్ కబడ్డీ బృందం మొదటి బహుమతి సాధించగా కట్కూరు గ్రామానికి చెందిన కబడ్డీ బృందం రెండో బహుమతి సాధించారు. ఖోఖో గేమ్‌లో బాలుర విభాగంలో బచ్చన్నపేట మోడల్ పాఠశాల ఖోఖో బృందం మొదటి బహుమతి సాధించగా కట్కూరు కోకో బృందం రెండో బహుమతి సాధించారు. బాలికల విభాగంలో బచ్చన్నపేట మోడల్ స్కూల్ కి చెందిన బృందం మొదటి బహుమతి సాధించగా కట్కూర్ గ్రామానికి చెందిన ఖోఖో బృందం రెండో బహుమతి సాధించారు. వాలీబాల్ గేమ్ లో నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బృందం మొదటి బహుమతి సాధించగా ఇటుకాలపల్లి గ్రామానికి చెందిన బృందం రెండో బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మమతాబాయి, తహసీల్దారు హుస్సేన్, ఎస్ఐ హమీద్, ఎంఈవో వెంకట్ రెడ్డి తదితరులు క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.

## వెల్ది మోడల్‌స్కూల్ ప్రవేశ పరీక్ష ఆన్‌లైన్ దరఖాస్తులు

రఘునాథపల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామంలోని తెలంగాణ మోడల్‌స్కూల్లో ఆరవ తరగతికి 2026-27 విద్యాసంవత్సరానికి గాను ప్రవేశాలకోసం సోమవారం ఒక ప్రకటనలో దరఖాస్తులు ఆహ్వానించారు. 7 నుండి 10వ తరగతులకు మిగిలి ఉన్న సీట్లకు గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ నెల 28వరకు దరఖాస్తు చేసుకోవచ్చునని, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు రూ.125, ఓసీ విద్యార్థులకు రూ.200 ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆన్లైన్ అప్లికేషన్స్ స్వీకరించబడతాయని తెలిపారు. మోడల్ స్కూల్లో నాణ్యమైన ఇంగ్లీష్ బోధన, 9వ తరగతి నుండి బాలికలకు ఉచిత హాస్టల్స్ సదుపాయం. ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్, ల్యాబ్, డిజిటల్ బోర్డ్స్ బోధన, దిక్సూచి, స్కౌట్స్ అండ్ గైడ్స్ లాంటి మెరుగైన విద్యాసౌకర్యాలు అందించబడతాయని తెలియజేశారు. ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫామ్ అందజే యబడతాయని తెలిపారు. ఈనెల 28 వరకు అందుబాటులో ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరించబడుతాయన్నారు. ఈ అవకాశాన్ని అందరు విద్యార్థులు ఉపయోగించుకోవాలని అదేవిధంగా ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న ఉంటుందని పాఠశాల ప్రిన్సిపల్ పాలకుర్తి శ్రీధర్ తెలియజేశారు.




# ప్రభుత్వ భూముల రక్షకులకే రక్షణ కరువు..!

**-గూడూరు జీపీఓపై దాడికి నిరసనగా భూపాలపల్లిలో రెవెన్యూ సిబ్బంది ఆందోళన**

**-భూపాలపల్లి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేత**

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ప్రభుత్వ భూముల రక్షణకు వెళ్లిన రెవెన్యూ అధికారులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యంలో గర్హనీయమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని జీపీఓల సంఘం రాష్ట్ర కార్యదర్శి బండి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు బందెల జితేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనిగాల కృష్ణమూర్తిలు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు



మాట్లాడుతూ..మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో గ్రామ పాలనాధికారి (జీపిఓ) షేక్ అబ్బాస్ మరియు రెవెన్యూ సిబ్బందిపై జరిగిన భౌతిక దాడిని నిరసిస్తూ, సోమవారం భూపాలపల్లి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. గత నెల 28వ తేదీన గూడూరు మండల గ్రామ శివారులోని సర్వే నెంబర్ 407లో ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించి, మొరం పోసి చదును చేస్తున్నట్లు ఫిర్యాదు అందడంతో తహశీల్దార్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయి విచారణకు వెళ్లిన జీపిఓ షేక్ అబ్బాస్ మరియు ఇతర రెవెన్యూ సిబ్బందిని అడ్డుకున్న దుండగులు, వారిపై భౌతిక దాడికి దిగినట్లు తెలిపారు. విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడి జరగడం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెవెన్యూ సిబ్బందిని తీవ్ర భయాందోళనలకు గురిచేసిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటమే లక్ష్యంగా పనిచేస్తున్న తమకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు గుర్తు చేశారు. షేక్ అబ్బాస్ మరియు సిబ్బందిపై దాడి చేసిన వారిని తక్షణమే గుర్తించి అరెస్ట్ చేయాలని, నిందితులపై కఠినమైన చట్టపరమైన కేసులు నమోదు చేయాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే రెవెన్యూ సిబ్బందికి తగిన రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీఓల సంఘ సభ్యులు, రెవెన్యూ సంఘాల ప్రతినిధులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సహ చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం..!

**-ఆర్టీఐ క్యాలెండర్ ఆవిష్కరణలో కాటారం తహశీల్దార్ నాగరాజు**

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజల చేతిలో ఒక బ్రహ్మాస్త్రమని కాటారం తహశీల్దార్ ఎ.నాగరాజు అన్నారు. సోమవారం కాటారం మండల తహసిల్దార్ కార్యాలయంలో 2026 యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహశీల్దార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రంలాగా పనిచేస్తుందని, అవినీతి, అక్రమాలకు తావు లేకుండా సమాచార హక్కు చట్టం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాలనలో పారదర్శకతతో పాటు ప్రభుత్వ అధికారులు జవాబు దారీ తనంతో ఉండాలని తహశీల్దార్ అన్నారు. యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ (యుఎఫ్) కాటారం సబ్ డివిజన్ కన్వీనర్ చింతల కుమార్ యాదవ్, సభ్యుడు బూడిద రాజ సమ్మయ్య, రెవెన్యూ పాల్గొన్నారు.

## అన్నారం మీదుగా చెన్నూరుకు ఆర్టీసీ బస్సులు నడపాలి

**-ప్రయాణికుల ఇబ్బందులు తీర్చి ఆదుకోవాలి**

**-మంచిర్యాల డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలతకు సర్పంచ్‌ల వినతి**

మహదేవపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం నుండి అన్నారం మీదుగా చెన్నూరుకు ఆర్టీసీ బస్సు సర్వీసులను వెంటనే ప్రారంభించాలని పలు గ్రామాల సర్పంచులు డిమాండ్ చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లా ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలతను కలిసి వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ.. మహాదేవపూర్ మండలం కాళేశ్వరం నుంచి పలుగుల, మద్దులపల్లి, చంద్రుపల్లి, అన్నారం మీదుగా చెన్నూరుకు ప్రతిరోజూ మూడు ట్రిప్పుల బస్సు సర్వీసులు నడపాలని కోరారు. ప్రస్తుతం రవాణా సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, ఆసుపత్రులకు వెళ్లే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ఉన్న సర్వీసులను పునరుద్ధరిస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. దీనిపై అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన బస్సు సర్వీసులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. పలుగుల సర్పంచ్ విజయలక్ష్మి, మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరిత, చంద్రుపల్లి సర్పంచ్ గురుసింగ బాపు, అన్నారం సర్పంచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో మహాదేవపూర్ విద్యార్థిని ప్రతిభ

**-రెండో స్థానంలో నిలిచిన రింషా..రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక**

**-విద్యార్థిని రింషాను అభినందించిన ఉపాధ్యాయ బృందం**

మహాదేవపూర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయిలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్‌లో మహాదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎండీ రింషా అద్భుత ప్రతిభ కనబరిచింది. పదో తరగతి చదువుతున్న రింషా జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలిచి రూ.1,500 నగదు బహుమతిని గెలుచుకోవడంతో పాటు, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ..విద్యార్థిని రింషా సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమని, భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థినిని పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పి.సరిత, ఎం.మధు, పి.సుధారాణి, డి. సరితాదేవి, ఎండీ ఒలిపాషా, జి.శ్రీనివాస్, పి.వసుధప్రియ, ఇ. వీరేశం, పి.సమ్మయ్య, బి.లీలారాణి, జి.రజిత, ఎండీ షహీదాబేగం, టి.ప్రసూనారాణి, జి.పూర్ణిమ, ఎం.ఆంజనేయులు, ఎండీ అజమత్ పాషా, అనూష తదితరులు పాల్గొని రింషాను అభినందించారు.

## రేపు మండల స్థాయి 'సీఎం కప్' క్రీడా పోటీలు..

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ప్రభుత్వ ఆదేశాల మేరకు రేపు బుధవారం కాటారం మండలకేంద్రంలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఎంఈఓ అద్దూరి బాబు, మండల విద్యాధికారిణీ శ్రీదేవీల పర్యవేక్షణలో ఈ పోటీలు జరుగనున్నాయి. ఇటట్టి పోటీలు కాటారం మండల పరిధిలోని కాటారం, చింతకాని, రేగులగూడెం క్లస్టర్‌లకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనవలసి ఉంటుందన్నారు. పోటీలు కాటారం మండలకేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. ఈసందర్భంగా సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ..క్రీడాకారులు నిర్ణీత సమయానికి వేదిక వద్దకు చేరుకుని తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడానికి ఈ సిఎం కప్ ఒక మంచి వేదిక అని, అర్హులైన క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## కేంద్ర బడ్జెట్‌పై మంత్రి శ్రీధర్‌బాబు తీవ్ర విమర్శ

**-విభజన హామీలను పెండింగ్‌లో పెట్టిన కేంద్రం**

**-వెంటనే విభజన హామీలను నెరవేర్చాలి..**

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు**

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై తీవ్రంగా ధ్వజమెత్తారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ ప్రజల ఆశలపై నీళ్లు చల్లిందని, పూర్తిగా నిరాశజనకంగా ఉందని కటుకంఠంతో విమర్శించారు.

**-తెలంగాణ విభజన హామీలు పెండింగ్..**

**-కేంద్ర నిరక్ష్యాన్లికి నిదర్శనం...**

ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర విభజన జరిగి ఇన్నేళ్లు గడిచినా, విభజన చట్టంలోని 42 కీలక అంశాలు నేటికీ పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉండటం కేంద్ర ప్రభుత్వ నిరక్ష్యాన్లికి స్పష్టమైన నిదర్శనమని మంత్రి మండిపడ్డారు. ఈ సమావేశాల్లోనైనా ఆ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించామని, కానీ కేంద్రం మళ్లీ మొండిచేయి చూపిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**-విభజన హామీలు వెంటనే నెరవేర్చాలి...**

రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కేంద్రం వెంటనే స్పందించి, విభజన హామీలను పూర్తిగా నెరవేర్చాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల ఎదుగుదల కోసం ఎదురుచూస్తున్న ఈ అంశాలపై కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని ఆయన స్పష్టం చేశారు. సమావేశంలో ఇజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, ధన్వాడ, మేడిపల్లి సర్పంచ్‌లు చీటూరి మహేష్ గౌడ్, గడవేని పవిత్ర-దేవేందర్ యాదవ్, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మాజీ సర్పంచ్ కారెంగల తిరుపతి గౌడ్, కామిడి వెంకట్ రెడ్డి, మజీద్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుంది



దుగ్గొండి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

క్రీడలతో శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఎంపిడీవో లెక్కల అరుంధతి, ఎంఈఓ రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సోమవారం మండల స్థాయి సీఎం కప్ ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. కష్టపడి ఇష్టంతో ఆడితే అనుకున్న గమ్యం నెరవేరుతుందన్నారు. విద్యార్థులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. క్రమశిక్షణతో ఆడితే అనుకున్న లక్ష్యం నెరవేరుతుందన్నారు. అనంతరం వాలీబాల్ ఆటను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, పీడీ ఐలయ్య, వైస్ ప్రిన్సిపాల్ చల్ల సతీష్, పంచాయతీ కార్యదర్శి నూనె వేణుప్రసాద్, పీఈటీలు లింగన్న, వెంకన్న, రజిత, దేవేందర్, కళ్యాణి, సమత, శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

## నీటి శుద్ధికరణ యంత్రం ప్రారంభం

దుగ్గొండి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సోమవారం నీటిశుద్ధికరణ యంత్రం తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపిడివో అరుంధతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యల భారిన పడవద్దన్నారు. విద్యార్థులు త్రాగే నీటి కోసం ఇబ్బందులు పడకుండా శుదిద్ధ యంత్రీకరణ నీరు త్రాగాలన్నారు. దానాలలో మహాదానం జలదానం చాలా గొప్పదన్నారు. నీటిని వృదా చేయకుండా పొదుపు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య, వైస్ ప్రిన్సిపాల్ చల్ల సతీష్, పంచాయతీ కార్యదర్శి నూనె వేణుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి సహ ఉద్యోగుల ఆర్థిక సాయం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



దాడిలో గాయపడిన వ్యక్తికి సహ ఉద్యోగులు ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన యువకుడు రాధారపు గణేష్ కుమార్ ఇటీవల జరిగిన దాడి ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా ఇట్టి విషయం తెలుసుకున్న తనతో పాటు పనిచేసే హైదరాబాదులోని రామచంద్రపురం ఐసిఐసిఐ సహోద్యోగులు దిగ్భ్రాంతికి గురయ్యారు. విషయం తెలుసుకున్న అదే బ్రాంచ్ సహోద్యోగులు మానవత్వంతో స్పందించారు. వారంతా కలిసి రూ.27,000 ఆర్థిక సహాయం అందించి మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో డేవిడ్‌రాజ్, సంపత్ రెడ్డి, మహేష్, శిరీష, విజయ్, వంశీ, సందీప్, ప్రదీప్, పాల్గొన్నారు. సహకారం అందించిన వారందరికీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## షార్ట్ సర్క్యూట్‌తో టాటాఏసీ వాహనం దగ్ధం

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



షార్ట్ సర్క్యూట్ కారణంగా టాటా ఏసీ వాహనం దగ్ధమైన సంఘటన నర్సంపేట పట్టణంలో సోమవారం నెల కొంది. చూస్తుం డగానే మంటల్లో చిక్కుకుని పూర్తిగా దగ్ధమైంది. ఘటన చోటుచేసుకున్న వెంటనే మంటలు వేగంగా వ్యాపించి, కొద్ది నిమిషాల్లోనే వాహనం ఖాళీ బూడిదగా మారింది. ఘటనను గమనించిన స్థానికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడటంతో పరిసర ప్రాంతాల్లో కలకలం రేగింది. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి వైపు ప్రజల చూపు

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల చూపు బిజెపి వైపు ఉందని వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం భారతీయ జనతా పార్టీ నర్సంపేట కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల ప్రభారి రావు పద్మ, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కాంటెస్ట్ అభ్యర్థి కంభం పార్థి పుల్లారావు చేత 30 మంది అభ్యర్థులకు బిఫామ్‌లు విడుదల చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట మున్సిపాలిటీపై బీజేపీ పట్టు మరింత బలపడుతుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. 30 వార్డులలో పోటీకి సిద్ధమైన బిజెపి అభ్యర్థులు అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాష్ట్ర రాజకీయాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుండగా, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి అర్థం కాక అయోమయ పరిస్థితి నెలకొందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజల ఆశలు, ఆకాంక్షలు భారతీయ జనతా పార్టీ (బిజెపి) వైపే కేంద్రీకృతమవుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రజా సమస్యలపై స్పష్టమైన దృక్పథం, అభివృద్ధి కేంద్రంగా పాలన, అవినీతికి తావులేని విధానాలతో బిజెపి ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుంటోంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, పారిశుధ్యం, రోడ్లు, తాగునీరు, భద్రత వంటి అంశాలపై బిజెపి ఇచ్చిన హామీలు ప్రజలను ఆకట్టుకుంటున్నాయన్నారు. ఇప్పటి వరకు అధికారంలో ఉన్న పార్టీల పనితీరుపై నిరాశ చెందిన ప్రజలు, ఒక నమ్మదగిన ప్రత్యామ్నాయంగా బిజెపిని చూస్తున్నారన్నారు. పట్టణాల అభివృద్ధికి కొత్త దిశ చూపగల శక్తి బిజెపికే ఉందన్న నమ్మకం ప్రజల్లో బలపడుతోంది. మొత్తంగా చూస్తే, ఈ మున్సిపల్ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలకు కీలక మలుపుగా మారనున్నాయని, ప్రజలు ఈసారి బిజెపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుల గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనువుల అంబేద్కర్, 30 వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థులు, బిజెపి సీనియర్ నాయకులు జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

నల్లబెల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



మండల పరిధిలోని లెంకాలపల్లి గ్రామంలో టి.జి.బీ బ్యాంక్ సిబ్బంది ఆధ్వర్యంలో రైతులకు ఆర్థిక అక్షరాస్యత సదస్సు కళాజాత నిర్వహించారు. బ్యాంక్ ద్వారా పొందే ఉపయోగాలను వివరించారు. క్రాప్ లోను తీసుకున్న వారు ఏడాది కాలంలో పునరుద్ధరణ చేయడం వలన 7 వడ్డీ మాత్రమే పడుతుందని, కేంద్ర ప్రభుత్వం నుండి 3 వడ్డీ రాయితీ పొందవచ్చన్నారు. కావున రైతులు వెంటనే బ్యాంక్‌కి వచ్చి పునరుద్ధరణ చేయగలరన్నారు. లేని యెడల వడ్డీ రాయితీ రాకపోను, 14 వడ్డీ విధించబడుతుందన్నారు. ఇతర బ్యాంక్ లతో పోల్చితే టి.జి.బి లో ఫిక్సడ్ డిపాజిట్ లపై అధిక వడ్డీ(6.45 )పొందవచ్చు, వయోరుద్ధులకు 0.50 ఇంకా అధిక వడ్డీ వర్తిస్తుంది అన్నారు. బంగారు ఋణాలపై వ్యవసాయ నిమిత్తం రూ.9000/ గ్రాముకి చొప్పున ఋణం పొందవచ్చన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా ద్వారా (రూ. 20/ తో, 1870 సం. వారు అర్హులు, రూ. 2లక్షల బీమా), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా (రూ.436/తో, 1850 సం. వారు అర్హులు, రూ. 2లక్షల బీమా),ఎస్.బి.ఐ.జనరల్ (రూ.2000/ తో, 1865 సం. వారు అర్హులు, రూ.40లక్షల బీమా) మొత్తంగా రూ.44లక్షల ఇన్సూరెన్స్ వార్తికానికి వర్తిస్తుంది. ప్రమాద బీమా ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసేవారు ఖచ్చితంగా పోలీస్ పంచనామా పొందు పర్చాలన్నారు. ఎస్.బి.ఐ. లైఫ్ ఇన్సూరెన్స్, ఎస్.బి.ఐ. జనరల్ హెల్త్ ఇన్సూరెన్స్ కూడా చేసుకోవచ్చన్నారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా (1840సం. వారు చేరితే)60 సం. తరువాత రూ.1000/ నుండి రూ. 5000/ వరకు పెన్షన్ పొందవచ్చన్నారు. ఏ.టి.ఎం. కార్డ్, మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ యొక్క ప్రయోజనాలు, ఆన్లైన్లో జరిగే మోసాలు, ఓటిపి నెంబర అపరిచితులకు తెలుపరాదన్నారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే టోల్ ఫ్రీ నెం. 1930కి వెంటనే సంప్రదించాలని సూచించారు. మహిళా సంఘాలను బలోపేతం చేయుటకు, సక్రమంగా కట్టే గ్రూపులకు అధిక లింకేజ్/ఋణం రూ.20 లక్షల వరకు బ్యాంక్ ఇస్తుందన్నారు. కావున అన్ని గ్రూప్స్ వాళ్ళు సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు. ముద్ర లోన్లు తీసుకున్న వారు సకాలంలో కట్టి అధిక లోన్లు తీసుకోవచ్చన్నారు. వ్యాపారం చేసుకునేవారు వాటి అభివృద్ధి కొరకు ఎమ్.ఎస్.ఎమ్.ఇ లోన్స్ సంబంధించిన డాకుమెంట్స్ పత్రాలను ఇచ్చి తీసుకోగలరు. ఖాతా ఉండి చాలా సంవత్సరాలు వాడని ఖాతాదారులు మీ ఆధార్, పాన్ కార్డ్ లేదా ఇతర సంబంధిత పత్రాలు ఇచ్చి కె.వై.సి చేయించుకొని మీ ఖాతా ను మరల పునరుద్ధరణ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్లు కిరణ్ నాయక్, మహేందర్, క్యాషియర్ భానుమూర్తి, గ్రామ సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి, రవీందర్, ఉప సర్పంచ్ కొలిపాక రఘుపతి, వార్డ్ మెంబర్ ఈరబోయిన రమేష్ ,వి.ఓ.ఏ.లు షాహీన్, బ్యాంక్ మిత్ర గాధం రాకేష్, సుధగాని ప్రమోద్, గ్రామ పెద్దలు, గ్రామ రైతులు, మహిళా సంఘాల వారు హాజరయ్యారు.

# కేంద్ర బడ్జెట్‌లో దివ్యాంగులకు తీరని అన్యాయం

నల్లబెల్లి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

నరేంద్ర మోదీ 300 రూపాయలతో ఒక పూట భోజనం కూడా రాని పరిస్థితి ఉంటే నెల మొత్తానికి దివ్యాంగుడికి ఇచ్చే పింఛన్ 300 ఏమిటని ఇది దివ్యాంగులపై చూపిస్తున్న జాలియా లేక అవహేళన అని ఎన్‌పీఆర్‌డి, ఐఎన్‌డీఐఏ వరంగల్ జిల్లా అధ్యక్షులు అడ్డ రాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 202627పై ఆయన స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 2012 నుంచి ఇప్పటివరకు అంటే దాదాపు 14 ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఇందిరా గాంధీ జాతీయ దివ్యాంగుల పింఛన్ కేవలం 300 వద్దే ఆగిపోయిందన్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకుతుంటే, కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు దోచిపెడుతున్న మోదీ ప్రభుత్వానికి, దేశంలోని కోట్లాది మంది దివ్యాంగులకు కనీసం 5,000 పింఛన్ ఇచ్చే మనసు లేదా అన్నారు. బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమ శాఖకు కేటాయింపులు పెంచామని చెప్పుకోవడం పచ్చి అబద్ధం, కొత్తగా ప్రవేశపెట్టిన పథకాలు కేవలం పాత వాటికి పేర్లు మార్చినవే తప్ప, క్షేత్రస్థాయిలో దివ్యాంగుల బతుకులు మార్చేవి కావన్నారు. వికసిత్ భారత్ అని గొప్పలు చెప్పుకునే మీరు, దివ్యాంగులను అంధకార భారత్‌లోకి నెట్టేస్తున్నారన్నారు. 2016 దివ్యాంగుల హక్కుల చట్టం ప్రకారం మాకు అందాల్సిన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం నిధుల కేటాయింపులో కేంద్రం కోత విధించడం దుర్మార్గమన్నారు. జనాభాలో గణనీయంగా ఉన్న దివ్యాంగులకు బడ్జెట్‌లో 1 నిధులు కూడా కేటాయించకపోవడం మీ వివక్షకు పరాకాష్ట వెంటనే కేంద్రం తన వాటా పింఛన్‌ను 5,000లకు పెంచాలన్నారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉన్న దివ్యాంగులందరినీ ఏకం చేసి ఢిల్లీ పీఠాన్ని కదిలించేలా పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రత్యేక పశువైద్య శిబిరాలు

ముత్తారం, ప్రభాతవార్త:

మండలంలో ఈ నెల 6న నిర్వహించనున్న ప్రత్యేక పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జి పశువైద్యాధికారిని కళ్యాణి సూచించారు. ఈ నెల 1 నుంచి 7 వర కు జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో ఈ ప్రత్యేక పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్ ఉచిత పంపిణీ


**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త: ఫిబ్రవరి 2 :**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో సోమవారం డిఎన్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో రూపొందించిన "డిఎన్ఆర్ విజయ పథం - ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్" ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి రాధిక అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన డిఎన్ఆర్ ట్రస్టు అధినేత దొడ్డ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు, వారి భవితను తీర్చిదిద్దడమే మన ప్రధాన కర్తవ్యం అనే నినాదంతో, విద్యాదానం మహాదానం అనే సంకల్పంతో గత పదిహేడు సంవత్సరాలుగా ములుగు జిల్లాలో గుణాత్మక విద్యాభివృద్ధి కోసం నిరంతరం కృషి, నిర్విరామ తపనతో నాన్న ఆశయ సాధనయే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు డా. కందాల రామయ్య సమన్వయంతో, రాష్ట్రంలోని వివిధ విషయ నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రూపొందించబడిన ఈ స్టడీ మెటీరియల్, పదవ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ మార్కులు సాధించేలా ప్రత్యేకంగా రూపకల్పన చేయబడిందని పేర్కొన్నారు. వెంకటాపూర్ మండలం లోని 5 ఉన్నత పాఠశాలలకు ఈ మెటీరియల్ ను తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం మరియు సాంఘిక శాస్త్రం వంటి అన్ని సబ్జెక్టులను కవర్ చేస్తూ, పబ్లిక్ పరీక్షల నమూనాకు అనుగుణంగా, స్వీయ అభ్యాసానికి



అనువుగా ఈ మెటీరియల్ రూపొందించబడిందని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ స్టడీ మెటీరియల్‌ను చక్కగా వినియోగించుకొని జిల్లా విద్యాశాఖ అమలు చేస్తున్న ప్రత్యేక కార్యాచరణకు అనుసంధానంగా వినియోగించి, ములుగు జిల్లాను పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే ముందంజలో నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ఈ స్టడీ మెటీరియల్‌ను పాఠశాల గ్రంథాలయంలో రిఫరెన్స్ మెటీరియల్‌గా భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమలో విళీగీ। జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, నల్లగుంట ప్రధానోపాధ్యాయురాలు కె భాగ్యలక్ష్మి, లక్ష్మీదేవిపేట ప్రధానోపాధ్యాయులు బి సురేష్, ఉపాధ్యాయులు డా,, కందాల రామయ్య, జనగాం బాబురావు. వంక సాంబయ్య, కె. రవి, బి వేణు, కె కిషోర్, విద్యార్థులు, పాల్గొన్నారు.

# వానదేవతలను రాజకీయాలకు వాడుకోవడం దౌర్భాగ్యం

## జయరాం రెడ్డి.



**మంగపేట జనవరి2, ప్రభాత వార్త.** రాజకీయానికి కష్టపడే తత్వాన్ని నేర్పిందే సీత క్కసీతక్క భయానికి భయం పుట్టించే తత్వం భయపడే రకం కాదు. సీతక్క గన్ను పట్టిన చెయ్యి పెన్ను పట్టిన చెయ్యి లోకానికి సమ న్యాయం చేసిన చేయి. మేడారం జాతర విజయవంతమైనందుకు బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు తట్టుకోలేక సీతక్క పై విమర్శలు, కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని సోమవారం మంగపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలకు మొక్కులు చెల్లించడానికి కోట్లాదిమంది భక్తులు వివిధ రాష్ట్రాల నుండి వివిధ దేశాల నుండి వచ్చిన సందర్భాలు ఈ 2026 జాతరలో ఉన్నాయి కండంతరాలు దాటిన సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఖ్యాతి మేడారం జాతర అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మంత్రి సీతక్కకి వస్తున్న మంచి పేరును తట్టుకోలేక బీఆర్ ఎస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకనే మంత్రి సీతక్క ని విమర్శిస్తున్నారని అన్నారు మేడారం జాతరకు లక్షలాది వెహికల్స్ వచ్చినాయని వెహికల్స్ రోడ్డు మీద జామ్ అయితే దానికి కారణం ప్రభుత్వమని అధికారులని మంత్రి సీతక్కని విమర్శించడం సరికాదని అదే విధంగా ఆర్టీసీ బస్సులు ట్రాఫిక్ జామ్ వల్ల సరైన సమయంలో ఆర్టిసి బస్టాండు కి రాకపోవడంతో కొంతమంది భక్తులు ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క అధికారులందరినీ సమన్వయపరచి భక్తులకు ఏ లోటు లేకుండా చేశారని అన్నారు దానిని కూడా టిఆర్ఎస్ పార్టీ నాయకులు వేరే విధంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని అన్నారు ఇది బీఆర్ఎస్ నాయకులకు సరైనది కాదని ప్రజలు మేడారం వచ్చే భక్తులు అంత గ్రహిస్తున్నారని అన్నారు టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ విధంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి మీ పరువు తీసుకోవద్దని అన్నారు.

# బూర రాంబాబు కుటుంబానికి ఆర్థిక సహాయం

## గుమ్మడి సోమయ్య.

**మంగపేట జనవరి2, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని కమలాపురం గ్రామంలో ఇటీవలే మరణించిన కరెంటు డిపార్ట్మెంట్ లో హెల్పర్ గా పని చేస్తున్న బూర రాంబాబు, కుటుంబాన్ని సోమవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య పరామర్శించి ధైర్యాన్ని చెప్పారు. రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు సోమవారం కమలాపురం గ్రామానికి చెందిన బూర రాంబాబు, కరెంటు డిపార్ట్మెంట్ లో హెల్పర్ గా పని చేస్తూ గ్రామం లో ఎన్నో సేవలు అందించారు, ఇటీవలే ఆరోగ్యం బాగా లేక చనిపోగా ఈ రోజు వారి నివాసంలో వారి కుటుంబాన్ని పరామర్శించి రూపాయలు 13,000, ఆర్థిక



సహాయం చేశారు. కమలాపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటారని ధైర్యం చెప్పి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు, నిమ్మల రాంబాబు, తూడి భగవాన్ రెడ్డి బట్టర్ శెట్టి గౌతం కుమార్, మేడిపల్లి వెంకటేశ్వర్లు, పడమటింటి శ్రీనివాస్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని రోడ్డు విస్తరణను వెంటనే నిలిపివేయాలి

### కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ధర్మసాగర్ గ్రామ స్వయం కృషి కాలనీవాసులు

**ధర్మసాగర్ 02, ప్రభాతవార్త.:** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఓ ప్రయివేట్ వెంచర్ కోసం గ్రామ పంచాయితీ పాలకవర్గంలో కొందరు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో ఒక ప్రయివేట్ వెంచర్ కోసం 40 ఫీట్ల వెడల్పుతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని అయితే గ్రామ పంచాయితీ రికార్డుల ప్రకారం అక్కడ కేవలం 20 ఫీట్ల రోడ్డుకు మాత్రమే ప్రపోజల్ ఉందని కాలనీ వాసులు తెలిపారు. అనుమతులకు మించి రోడ్డు వేయడం వల్ల తమ ఇంటి స్థలాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై కాలనీ వాసులు 20 ఫీట్ల రోడ్డు మాత్రమే



వేయాలని కోరుతూ పనులను అడ్డుకున్నప్పటికీ పంచాయితీ కార్యదర్శి సర్పంచ్ భర్త కాలనీ వాసుల మాటను పట్టించుకోకుండా వెంచర్ నిర్వాహకులకు మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు. ప్రజల అభ్యంతరాలను పక్కనపెట్టి బలవంతంగా రోడ్డు పనులు కొనసాగిస్తున్నారని తెలిపారు. తమకు న్యాయం జరగకపోవడంతో చేసేదేమీ లేక కాలనీ వాసులు జిల్లా కలెక్టర్‌కు గ్రీవెన్స్ సెల్ ద్వారా పిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అనుమతులు లేని రోడ్డు విస్తరణను వెంటనే నిలిపివేసి, ప్రజలకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌ను కోరారు.

# ములుగు వార్త

# మున్సిపాలిటీ ఎన్నికల్లో హస్తం హవ చాటాలి

### మంత్రి సీతక్క.

### కాంగ్రెస్ పార్టీ బలపడుతున్న అభ్యర్థులను గెలిపించాలని వినతి.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడ్డ ములుగు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన 20 వార్డుల సభ్యులను ప్రతి ఒక్కరిని గెలిపించాలని ములుగు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సహకరించాలని ములుగు పట్టణ ప్రజలకు మంత్రి సీతక్క కోరారు. 2023 శాసన సభ ఎన్నికల్లో ఎలాగైతే తనను భారీ మెజారిటీతో గెలిపించి రాష్టానికి మంత్రిని చేశారో అలాగే ములుగు మున్సిపాలిటీలో మొదటి సారి జరుగుతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులందరిని గెలిపించి ములుగు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని మంత్రి సీతక్క అన్నారు. ములుగు పట్టణానికి 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేశామని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని మంత్రి సీతక్క కోరారు.

# జిల్లా ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా సప్పిడి సంజన నియామకం



**గోవిందరావు పేట ప్రభాతవార్త** గోవిందరావుపేట మండలం పసర గ్రామ ఉపసర్పంచ్ నీ ములుగు జిల్లా ఉపసర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా సప్పిడి సంజన సతీష్ రెడ్డి ని నియమించారు. ఈ అవకాశం నాకు ఇచ్చిన మంత్రి సీతక్కకి కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆమె అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపసర్పంచ్‌ల సమన్వయం గ్రామాల అభివృద్ధి కార్యక్రమాల వేగవంతం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఆమె సేవలు అందిస్తారని ఫోరం సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంజన మాట్లా డుతూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామీణాభి వృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ఉపసర్పంచ్‌ల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసు కెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అందరి సహకారంతో జిల్లాలోని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఫోరం నాయకులు సభ్యులు సంజనకు శుభాకాంక్షలు తెలియజేసి ఆమె నాయకత్వంలో ఉపసర్పంచ్ లకు మరింత బలం చేకూరుతుందని అన్నారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభం

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త, ఫిబ్రవరి 2 :**
మండలంలోని పాలంపేట గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు స్థానిక సర్పంచ్ చల్లగోండ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఈరోజు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం అని, 2005 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, కోట్ల మంది కూలీలు ఈ పథకం ద్వారా ఉపాధి పొందుతున్నారని తెలిపారు. మన గ్రామంలో కూడా ఇట్టి పథకాన్ని కూలీలు వినియోగించుకోని లబ్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రేవతి, ఫీల్డ్ అసిస్టెంట్ ఏలూరి విక్రమ్, వార్డు మెంబర్ సయ్యద్ అమీర్, గ్రామస్తులు, కూలీలు పాల్గొన్నారు.



# ఇది ప్రజా అనుకూల బడ్జెట్ కాదు

**సబ్ కా సాత్ సబ్ కా కార్పొరేట్ వికాస్ బడ్జెట్**

**కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను నిరసించండి.**

**సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్**



**ఫిబ్రవరి 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** 202627 సంవత్సరం బడ్జెట్ను కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ రూ 53,47,315 వేల కోట్ల రూపాయల బడ్జెట్ను ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ప్రపంచ మార్కెట్ లో భారత్ ను అనుసంధానిస్తామని, వికసిత భారత్లో భాగంగా యువత ఆకాంక్షలను అద్దం పట్టేలా బడ్జెట్ను తీసుకొచ్చామని, నైపుణ్యం, పోటీతత్వం ఉత్పాదకతతో భారత్ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్తామని ఇది సబ్ కా సాత్ సబ్ కా వికాస్ ఆధారిత బడ్జెట్గా పేర్కొన్నారు. బడ్జెట్ తీరుతెన్నులను పరిశీలిస్తే కేంద్ర బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ల లాభాలు, ప్రయోజనాల కోసమే రూపొందించిన బడ్జెట్గా అర్థమవుతుంది. ఈ బడ్జెట్ ప్రజాఅనుకూల బడ్జెట్ కాదు. ఈ బడ్జెట్ సబ్ కా సాత్ సబ్ కా కార్పొరేట్ వికాస్ బడ్జెట్గా ఉంది. ఈ బడ్జెట్లో సంపద సృష్టికర్తల గురించిన ఊసే ఎత్తలేదు. ప్రజల కొనుగోలు శక్తి పెంచే చర్యలు, కనీసవేతనాల నిర్ణయం, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం, యువతకు ఉపాధి, ధరల స్థిరీకరణ వంటి మౌలిక సమస్యల్ని పట్టించుకోలేదు. సంస్కరణల పేరుతో ప్రైవేటీకరణను వేగవంతం చేసేందుకు పలు సంస్కరణలను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్ కార్మికులు, రైతులు, పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి ప్రజలపై భారాల మోపే విధంగా రూపొందించారు. ఇది కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక బడ్జెట్. ఈ బడ్జెట్ని నిరసించాలని, ప్రజా అనుకూల బడ్జెట్గా సవరించాలని డిమాండ్ చేస్తూ పోరాడాలని సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ పిలుపునిస్తున్నది. ఈ బడ్జెట్లో కార్పొరేట్లకు వేల కోట్ల రూపాయల ఇన్ఫ్రాస్ట్రక్చర్, మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాజెక్టులు కట్టబెట్టింది. కార్పొరేట్ పెట్టుబడులకు పన్నుల్లో స్థిరత్వం, రాయితీలు, సడలింపులను ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేటీకరణకు మరింతగా వేగం పెంచింది. కార్మికుల ఉద్యోగ భద్రత ఉపాధి హామీపై ఒక్క మాట కూడా బడ్జెట్లో లేదు. ఈ బడ్జెట్ దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్ళేదిగా లేదు. కొద్దిమంది కార్పొరేట్లు యొక్క సంపదను పెంచేందుకు కోట్లాది ప్రజల జీవన హక్కులను తాకట్టు పెట్టేదిగా ఉంది. ఉపాధి, నైపుణ్యము, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి మాయమాటలు తప్ప మరేమీ లేదు. ఉపాధి సృష్టి పేరుతో శాశ్వత ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్టు, గిగ్, ఔట్సోర్సింగ్ ఉపాధిని పెంచే బడ్జెట్. కార్మికులకు ఉద్యోగ భద్రత, ఉపాధి హామీ, కనీస వేతనాల పెంపు, అసంఘటితరంగ కార్మికులు, స్కీం వర్కర్లకు సంబంధించి సామాజిక భద్రత అయిన పెన్షన్, ఈఎస్ఐ, పీఎఫ్ లాంటి వాటి అమలుపై ప్రస్తావన లేదు. జీఎస్టీ, లేబర్ కోడ్లలో సంస్కరణలు కొనసాగిస్తామని బడ్జెట్లో విస్పష్టముగా పేర్కొన్నారు. లేబర్ కోడ్స్ వల్ల నష్టపోతున్న కార్మికుల యొక్క సమస్యల గురించి స్పందన లేదు. ఈ బడ్జెట్ అసమానతల్ని పెంచేదిగా ఉంది. ఇది కార్మికుల హక్కులను హరించే, ఉపాధి రహిత బడ్జెట్. కాజీపేట రైల్వే డివిజన్, కొత్త లైన్ల ప్రతిపాదన వరంగల్ నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు లాంటివేవీ కూడా ఈ బడ్జెట్ లో ప్రస్తావనకు రాలేదు.

# విద్యారంగానికి సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కేంద్ర ప్రభుత్వం

**ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి**




**ఫిబ్రవరి 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులు తీవ్ర నిరాశకు గురిచేశాయి. దేశ భవిష్యత్తును నిర్ణయించే విద్యను నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి నిర్లక్ష్యం చేసింది. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన కేంద్ర బడ్జెట్ ను అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏ ఐ ఎఫ్ డి ఎస్) తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి తీవ్రంగా ఖండించారు. సోమవారం హన్మకొండ నుండి పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి మాట్లాడుతూ.... కేంద్ర బడ్జెట్ మొత్తం సుమారు ..53.5 లక్షల కోట్లు కాగా, విద్యారంగానికి కేటాయించిన మొత్తం కేవలం ..1.39 లక్షల కోట్లు మాత్రమే, అంటే మొత్తం బడ్జెట్లో సుమారు 2.6 మాత్రమే. ఇది ప్రపంచంలో అత్యధికంగా ఉన్న యువత, విద్యార్థులు గల దేశానికి పూర్తిగా సరిపోని, బాధ్యతారాహిత్యపు కేటాయింపులు ఇవి. కేంద్ర బడ్జెట్ లో కనీసం 10 శాతం జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నా కూడా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గు చేటు. స్వయంగా కేంద్ర ప్రభుత్వమే తీసుకొచ్చిన విద్యార్థి వ్యతిరేక జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి 2020) ప్రకారం విద్యపై జిడిపి లో కనీసం 6 ఖర్చు చేస్తామని చెప్పారు. వారు చెప్పిన దాని ప్రకారం అయినా నిధుల కేటాయింపు లేదు. అంటే విధాన ప్రకటనలు ఒకవైపు, నిధుల కేటాయింపులు మరోలా ఉండడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని స్పష్టంగా చూపిస్తోంది. ప్రభుత్వ పాఠశాలలు, గ్రామీణ విద్య, లక్షల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల నియామకాలు, స్కాలర్షిప్లు వంటి మౌలిక అవసరాలపై తగిన నిధులు కేటాయించలేదు. ఐఐటి, కేంద్ర విశ్వవిద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులకు ఫీజులను నియంత్రించలేదు. స్కాలర్ షిప్స్ పెంచలేదు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు తీసుకొచ్చి విద్యార్థులపై ఆర్థిక భారాన్ని పెంచుతున్నారు. దీనివల్ల పేద, దళిత, ఆదివాసి, వెనుకబడిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతారు. ఏఐ, స్కిల్ డెవలప్మెంట్, కంటెంట్ క్రియేషన్ వంటి మార్కెట్ ఆధారిత రంగాలపై మాత్రమే దృష్టి పెట్టడం వల్ల విద్యలో అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఎస్సీ ఎస్టీ ఓబీసీ, మైనారిటీ మరియు పేద విద్యార్థుల కోసం ఉన్న స్కాలర్షిప్లు, ఫెలోషిప్లను పెంచకపోగా కోతల విధిస్తున్నారు. ఇది సామాజిక న్యాయంపై నేరుగా దాడి చేయడమే. ఉన్నత విద్యలో ఫీజుల నియంత్రణపై ఎలాంటి హామీ లేకపోవడం విద్యను హక్కుగా కాకుండా సరుకుగా మార్చే ప్రయత్నాన్ని దూకుడుగా ముందుకు తీసుకొస్తుంది. విద్య అనేది కార్పొరేట్ అవసరాలకు మాత్రమే సేవ చేసే సాధనం కాదు. అది సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యాన్ని బలపరిచే మూలాధారం. కానీ ఈ బడ్జెట్ ఆ దిశగా కాకుండా విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు దారితీసే విధంగా ఉంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన సైనిక్, నవోదయ స్కూల్స్, ఐఐఎం, ఐఐటి, సెంట్రల్ యూనివర్సిటీల ఏర్పాటుపై కనీస ప్రకటన లేకపోవడం తెలంగాణ విద్యార్థి లోకాన్ని మోసం చేయడమే. ఈ కింది ప్రతిపాదనలకు ఆధారంగా బడ్జెట్ ను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఫిబ్రవరి 2, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

వరంగల్ జిల్లా సంగెం మండలం మొండ్రాయి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం 25 వ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఎంతో ఘనంగా జరిగింది. ఈ సమ్మేళనానికి పదవ తరగతి 2000 2001 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై తమ విద్యాభ్యాస కాలాన్ని మళ్లీ గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి స్నేహాలు, తరగతి గదుల జ్ఞాపకాలు, గురువుల బోధనలు గుర్తుచేసుకుంటూ ఆనందంగా సమయాన్ని గడిపారు. ఈ సందర్భంగా తమ జీవితాలకు దిశానిర్దేశం చేసిన గురువులను ఘనంగా సత్కరించారు. గురువులు రాఘవేంద్రరావు, సోమనాథ రాజు, కుమారస్వామి, పద్మావతిలను శాలువాలు కప్పి, పుష్ప గుచ్ఛాలు అందించి గౌరవించారు. గురువులు చేసిన సేవలను కొనియాడుతూ, వారి మార్గదర్శకత్వం వల్లే తాము ఈ స్థాయికి చేరుకున్నామని పూర్వ విద్యార్థులు భావోద్వేగంగా వెల్లడించారు. గురువులూ తమ శిష్యుల విజయాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తూ ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరకు పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనం పాత జ్ఞాపకాలను తిరిగి జీవంతం చేస్తూ అందరిలోనూ అపూర్వమైన అనుభూతిని కలిగించిందన్నారు.



# ఏటూరునాగారం వార్త

## కానిస్టేబుల్ సౌమ్య కుటుంబాన్ని ఆదుకోవాలి

**హన్మకొండ కలెక్టర్కు పద్మశాలి పరపతి సంఘం వినతి**

**ప్రభాతవార్త సుబేదారి:** విధి నిర్వహణలో భాగంగా గంజాయి ముఠాల కర్కశత్వానికి బలియైన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని పద్మశాలి పరపతి సంఘం డిమాండ్ చేసింది. సోమవారం హన్మకొండ జిల్లా కలెక్టరేట్లో సంఘం కన్వీనర్ విద్యం రాజగోపాల్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ.. అక్రమ రవాణాను అడ్డుకున్న పద్మశాలి బిడ్డ సౌమ్యపై గంజాయి ముఠా సభ్యులు అత్యంత దారుణంగా దాడి చేసి ప్రాణాలు తీయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితురాలి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని కోరుతూ పలు డిమాండ్లను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. మృతురాలి కుటుంబానికి రూ.1 కోటి ఆర్థిక సహాయం అందజేయాలి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి, సౌమ్య రిటైర్మెంట్ వరకు వచ్చే పూర్తి వేతనాన్ని ఆ కుటుంబానికి అందజేయాలి, ఆమె సాహసాన్ని గుర్తించి ఖీవీర వనితఖి బిరుదుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్రపతి అవార్డు వచ్చేలా సిఫార్సు చేయాలి. ఆర్థిక సహాయాన్ని 30 రోజుల్లోగా చెల్లించి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోమిడి నుంచి గుర్రం కోటేశ్వర్, కాజీపేట నుంచి దేవులపల్లి సదానందం, చక్రపాణి, ఎక్సైజ్ కాలనీ నుంచి తలకొక్కుల శ్రీనివాస్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిట్ల వెంకటేశ్వర్లు, ఇంజనీర్స్ సంఘం నుంచి కొక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ గ్రామమే లక్ష్యంగా ముందడుగు సర్పంచ్ అజయ్ కుమార్

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 2 (ప్రభాత వార్త)**



హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో సోమవారం గ్రామంలోని 1వ వార్డు నుండి 12వ వార్డు వరకు "స్వచ్ఛ భారత్" కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్కుమార్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో రాబోయే 5 సంవత్సరాల పాటు ప్రతిరోజూ ఒక వార్డు చొప్పున పారిశుద్ధ్య పనులు జరిగేలా ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలిపారు. సర్పంచ్ స్వయంగా 1వ వార్డులో గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు. వీధుల శుభ్రత, డ్రైనేజీల నిర్వహణను దగ్గరుండి పర్యవేక్షించారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకి సూచించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజయ్కుమార్, వార్డు సభ్యులు దుర్షనపెల్లి మంగ, పెద్దబోయిన రమాదేవి, హరికృష్ణ యాదవ్, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## వరుసగా రెండవ సారి సోషల్ స్టేట్ లెవెల్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నికైన ఊకల్ విద్యార్థి

**రాయపర్తి ప్రభాతవార్త జనవరి 2**



వరంగల్ జిల్లాలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ యాకుబ్పుర స్కూల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కు రాయపర్తి మండలం ఊకల్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థి బి .విష్ణు మూడవ బహుమతి సాధించి రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నికయ్యారు. ఒకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గత సంవత్సరం కూడా స్టేట్ లెవెల్ సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఎన్నిక కావడం జరిగింది. పాఠశాల విద్యార్థిని బుర్ర విష్ణును గైడ్ టీచర్ సంకూరి రాజు ను రాయపర్తి మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాయుల బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షులు తాటిపాముల రమేష్ , జిల్లాలోని సోషల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభ్యర్థుల టికెట్ కు రేటు

**( పరకాల ప్రభాత వార్త)**

పరకాల పురపాలక సంఘం ఎన్నికల పోటీ ఖరీదయి పోయింది. ఒక్కొక్క పార్టీ తలో విధంగా రేటు ఖరారు చేసినట్లు సమాచారం. ప్రధాన పార్టీలో బి.ఫామ్ ఇవ్వడానికి లక్షల్లో రూపాయలు డిపాజిట్ వేయాలనే నిబంధన విధించినట్లు తెలిసింది. మూడు ప్రధాన పార్టీలో ఇదే వ్యవహారం కొనసాగుతోందని ప్రచారం జరుగుతోంది. ఒక పార్టీ కౌన్సిలర్ పార్టీ అభ్యర్థిత్వానికి రూ.20 లక్షలు, రెండవ పార్టీ రూ.15 లక్షలు, మూడవ పార్టీ రూ.15 లక్షలు డిపాజిట్ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఇదిలా ఉండగా చైర్మన్ పదవికి పోటీ పడేవారు సుమారు రూ.రెండు కోట్ల దాకా డిపాజిట్ చేయాలనే ఆంక్ష ఉన్నట్లు తెలుస్తోంది. కాగా అలా డిపాజిట్ చూపించిన, చేసిన రూపాయలను అభ్యర్థికి చెందిన ఒక వ్యక్తి, పార్టీ తరుపు నుంచి ఒకరు కలిసి ఖర్చు చేయాలనే నిబంధన కొనసాగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయినా వెనుకాడకుండా ఎంత ఖర్చయినా డిపాజిట్ చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తున్నట్లు ఆయా పార్టీ వర్గీయులే చెబుతున్నారు. ఎన్నికలు కూడా జాక్ పాట్ గా మారి పోయాయని పలువురు చర్చించుకోవడం గమనార్హం. శుక్రవారం నాటికి నామినేషన్ ల పర్వానికి చివరి రోజు కావడం గమనార్హం. నామినేషన్ తో పాటు బి.ఫామ్ కూడా సమర్పించాల్సి ఉంటుందని ఈ కొత్త రకం తతంగం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. లేకుంటే ఆయా పార్టీల టికెట్ లు ఆశించే వారి సంఖ్య అధికం అవుతుందని ముందు జాగ్రత్తగా ఈ విధానం అమలు చేస్తున్నట్లు అవగతమవుతున్నది. అయినా కొందరు వెనకడుగు వేయకుండా బరిలో నిలిచేందుకు సంసిద్ధులై ముందుకు వస్తున్నట్లు సమాచారం.

# ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించిన చల్లా

**పరకాల ఫిబ్రవరి 2 (ప్రభాత వార్త)**



పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని సోమవారం పరకాల పట్టణంలోని 9వ వార్డు నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా తోలుత పరకాలలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల్లో విజయానికి శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆశీస్సులు కోరుకున్నారు. అనంతరం ప్రచార రథానికి వాహన పూజ నిర్వహించి ఇంటింటి ప్రచారాన్ని అధికారికంగా ప్రారంభించారు. ప్రచారంలో భాగంగా చల్లా ధర్మారెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పరకాల పట్టణానికి జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అలాగే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అవగాహన కల్పించారు. పరకాల ప్రజలే తన బలం, తన రాజకీయ జీవితానికి మూలమని పేర్కొన్న చల్లా ధర్మారెడ్డి , ఈ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, వార్డు స్థాయి కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో 12వ వార్డు రూపురేఖలు మారుస్తా

**పరకాల ఫిబ్రవరి 2 (ప్రభాత వార్త)**



ప్రజా సేవ చేయాలనే సంకల్పంతో మీముందుకు వచ్చాను. ఒక్కమారు సేవచేసే అవకాశమివ్వండి. అభివృద్ధిలో 12వ వార్డు రూపురేఖలు మారుస్తానని 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గంట కళావతి వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 12వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరిగి కారుగుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. వార్డు ప్రజల నుంచి ఆమె కు విశేష ఆధరణ లభించింది. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలు పరకాల ను పాలించిన కాంగ్రెస్ అభివృద్ధిని పట్టించుకోలేదని వాపోయారు. పేదింటి ఆడబిడ్డలచదువు, పెళ్లిలకు ఆర్థికంగా చేయూతనిస్తానని తెలిపారు. అదే విధంగా పేదల అంత్యక్రీయలకు ఆర్థిక సహాయం చేయనున్నట్లు స్పష్టం చేశారు. వార్డులో సీసీరోడ్లు, వీధి దీపాలు, అండర్ డ్రైనేజి పనులు చేస్తానని వివరించారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో పేదలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందాయని, ప్రజలు మరోమారు కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారని చెప్పారు. ఏది ఏమైనా 12 వ వార్డులో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తామని పేర్కొన్నారు.

# 12వ వార్డులో అభివృద్ధి శూన్యం

**పరకాల ఫిబ్రవరి 2 (ప్రభాత వార్త)**

పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకి అధికారం ఇచ్చామని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండేళ్లు అధికారం ఇచ్చిన ఈరెండు ప్రభుత్వాలు 12వ వార్డు అభివృద్ధిని పట్టించుకోలేదని పరకాల మున్సిపాలిటీ 12వ వార్డు బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఆకుల లావణ్య శ్రీధర్ అన్నారు. సోమవారం 12వ వార్డ్ లో ఇంటింటికి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 11న జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తమను భారీ మెజారితో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఒట్టేసి చెబుతున్నాం.. ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఆడంబరాలు చేసి మోసం చేసే మనసత్వం కాదన్నారు. అభివృద్ధి కోసం ఆలోచించి అభివృద్ధి చేసే పోరాట పట్టిన కలిగిన మనసత్వం మాదన్నారు. గత పది సంవత్సరాలుగా మున్సిపాలిటీలో ఐదు సంవత్సరాలుగా ఈ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది కానీ అభివృద్ధి మాత్రం ఆమడ దూరంలో ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అధికారంలో ఉండి కూడా మున్సిపల్ అభివృద్ధి శూన్యం అంటే ఆ పార్టీ నాయకులు మన వార్డును అభివృద్ధి చేయలేకపోయారన్నారు. అలాంటి నాయకులు మళ్ళీ కొత్త సాకులతో మీ ముందుకు వస్తున్నారని, ఒకసారి ఆలోచించండి విజ్ఞప్తి చేశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి చేయలేని వారు ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి ఏరకంగా అభివృద్ధి చేయగలరన్నారు. 12వ వార్డు ప్రజలారా ఒక్కసారి లోతుగా ఆలోచించండి మరోసారి మోసపోకండి. అభివృద్ధి కొరకై ఒక్కసారి భారతీయ జనతా పార్టీకి ఈ వార్డులో అవకాశం ఇవ్వండని, అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల అభివృద్ధి ఏ విధంగా ఉందో ... రేపు పరకాల మున్సిపాలిటీ అలాగే అభివృద్ధి చేసుకుందామన్నారు. ధర్మం మా నినాదం అభివృద్ధి మా విధానం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు

# ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ హుండీ లెక్కింపు 14,85,296 రూపాయలు ఆదాయం

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 2 ( ప్రభాతవార్త**



)హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ ఉత్సవాలు ముగిసిన సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు అనిల్ ఆధ్వర్యంలో సోమవారం హుండీ లెక్కింపు నిర్వహించినట్లు కార్య నిర్వహణ అధికారి పి కిషన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ ఆదాయం వేలంపాటలటెండర్ల ద్వారా ఆరు లక్షల 18 వేల రూపాయలు, హుండీ లెక్కింపు ద్వారా ఎనిమిది లక్షల 67 వేల రెండు వందల తొంబై ఆరు రూపాయలు సమకూరినట్లు సమ్మక్క సారలమ్మ మొత్తం ఆదాయం 14,85,296 రూపాయలు , మిశ్రమ వెండి 249 మిల్లీగ్రాములు, మిశ్రమ బంగారం 390 మిల్లీగ్రాములు సమకూరినట్లు తెలిపారు. ఈ ఆదాయాన్ని గ్రామ సర్పంచ్, చైర్మన్ కి అప్పగించినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి, సమ్మక్క సారలమ్మ చైర్మన్ జక్కుల ఐలయ్య, కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు ఆదరి రవీందర్, జక్కుల మల్లికార్జున్, మాడుగుల అశోక్ ,ముల్కనూర్ ఎస్సై రాజు , రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డివి చౌకబారు రాజకీయాలు

**పరకాల ఫిబ్రవరి 2( ప్రభాత వార్త)**



పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి వి చౌకబారు రాజకీయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ మండిపడ్డారు. పట్టణంలోని 22వ వార్డుకు చెందిన పలువురు బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సమక్షంలో చేరారని ప్రకటించుకున్న నేపథ్యంలో సోమవారం బీజేపీ పట్టణ అధ్యక్షుడు నిరంజన్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు చెబుతున్న వారిలో ఒక్కరికి కూడా బీజేపీలో కనీస సభ్యత్వం లేదని స్పష్టం చేశారు. బీజేపీతో ఏ విధమైన సంబంధం లేని వారిని తమ పార్టీ నాయకులుగా చెప్పుకుంటూ కాంగ్రెస్‌లో చేర్చుకున్నామని ప్రచారం చేసుకోవడం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసుకుంటున్నదని అన్నారు. బీజేపీకి పరకాలలో బలమైన కేడర్ ఉందని అన్నారు. ప్రజల మద్దతుతో పరకాలలో బీజేపీ పార్టీ మరింత బలోపేతమైందని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కి పరకాల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఎమ్మెల్యే వేస్తున్న చిల్లర ఎత్తుగడలను ప్రజలు తిప్పికొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలను పరకాల ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ఇప్పటికైనా పరకాలను జిల్లా స్థాయిలో అభివృద్ధి చేసేందుకు దృష్టి పెట్టాలని, అవగాహన లేని రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే ఎన్ని ప్రయత్నాలు చేసినా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడం గగనమేనని నిరంజన్ పేర్కొన్నారు.

# గ్రామీణ యువత ప్రతిభకు సీఎం కప్ క్రీడలు దోహదం.



**నడికుడ, ఫిబ్రవరి 02(ప్రభాతవార్త):**

సీఎం కప్ క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహద పడుతాయని నడికూడ మండల సర్పంచ్ కూడ్ల మాలహాల్ రావు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను సర్పంచ్ మాలహాల్ రావు ప్రారంభించారు. సీఎం కప్ క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహద పడుతాయని నడికూడ మండల సర్పంచ్ కూడ్ల మలహాల్ రావు అన్నారు. సోమవారం నడికూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన హాజరై టాస్ వేసి ప్రారంభించి అయన మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన ఎంతో గొప్పదని, గ్రామాల్లో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారి ప్రతిభను చాటేలా విద్యార్థులు సీఎం కప్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి విద్యార్థులు మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె.హనుమంత రావు, మండల పరిషత్ అధికారి మార్గవి రెడ్డి, సీఎం కప్ మండల ఇంచార్జి వెంకన్న, ఉప సర్పంచ్ టి.సంపత్, ఎస్.జి.యఫ్.ఐ సెక్రెటరీ ఆర్.సుభాష్, మండలంలోని వివిధ పాఠశాల నుండి వచ్చిన క్లస్టర్ ఇన్చార్జులు మరియు పీ.డీలు, పీ.ఈ.టీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరబండరాజు నగర్ కాలనీ వాసుల ధర్నా

## బల్దియా ముందు ఖాళీ బిందెలతో కాలనీ వాసులు కమీషనర్ కు వినతిపత్రం అందజేత



వరంగల్ సిటి ఫిబ్రవరి2 ప్రభాతవార్త

రెండు వారాలుగా తాము ఉంటున్న గుడిసెలకు తాగునీటి సరఫరాను నిలిపివేసిన గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పై చెరబండరాజునగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం రోజున నిరసన ధర్నాను గ్రేటర్ కార్యాలయం ఎదుట నిర్వహించారు.స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,మేయర్ గుండు సుధారాణి కావాలనే గుడిసెవాసులను వెళ్లగొట్టేందుకే ఎటువంటి సమాచారం ఇవ్వకుండా తాగునీటి సరఫరాను నిలిపివేశారని అన్నారు.వెంటనే కాలనీ వాసులకు నీటి ని పునఃరుద్ధరించాలని డిమాండ్ చేశారు.కాలనీ నుంచి కార్పొరేషన్ వరకు అంబేద్కర్ చిత్ర పటం,ఖాళీ బిందెలు, కుండలతో,డప్పుచప్పుళ్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్పొరేషన్ ఎదుట పెద్దెత్తున నినాదాలు చేశారు.అనంతరం కార్పొరేషన్ కమీషనర్ చాహత్ భాజ్ పాయ్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బస్కుల కుమారస్వామి, గన్నారపు రాజు,జన్ను ప్రవీణ్,ఎర్రోళ్ల కర్ణాకర్,పుల్లా రత్నాకర్, రడపాక బాబు, రడపాక రేణుక,జన్ను సునీల్, మాచర్ల యమునా,దళిత నాయకులు కార్పొరేటర్ సోదా కిరణ్,మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు డా. కంజర్ల మనోజ్ కుమార్,కొడకండ్ల సదాంత్, పున్నం చందర్, కోటిలింగం,జయరాం,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి, అనుచరులపై కేసులు నమోదు

వర్ధన్నపేట/వరంగల్ 02 ఫిబ్రవరి ప్రభాత వార్త

తొర్రుర్ డివిజన్, వర్ధన్నపేట డివిజన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆయన అనుచరులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ ఎర్రబెల్లి దయాకర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నర్వహించారు. కేసీఆర్ కి నోటీసులు ఇస్తే రాష్ట్రంలో అడుగడుగునా ధర్నా రాస్తారోకో లు నిర్వహిస్తామని అంటూనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ లు జాతీయ రహదారి 563 పై ధర్నా నిర్వహించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ధర్నాలు రాస్తోరోకోలు నిర్వహించడమే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడంతో ధర్నా నిర్వహించిన నేతలపై కేసులు నమోదు అయ్యాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్, మాజీ మార్కెట్ ఛైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, పట్టణ అధ్యక్షుడు గోధుమలు మధుసూదన్ తదితరులపై బి.ఎన్.ఎన్ చట్టం ప్రకారం 181, 223 శిక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

## కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలం

### సిహెచ్ రంగయ్య సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి

వరంగల్ సిటి ఫిబ్రవరి2 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల అధ్యక్షతన జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య మాట్లాడారు.నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని, గ్రామీణ అభివృద్ధికి వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా ఉందని, రైతాంగానికి ఉపయోగపడే విధంగా లేదని,నిరుద్యోగ నిర్మూలనకు ఉద్యోగ కల్పనకు భరోసానివ్వలేదని, సామాజిక సంక్షేమానికి అనుకూలంగా లేదని, విమర్శించారు.వరంగల్ జిల్లాకు ఈ బడ్జెట్లో కేటాయింపులు ఏమి లేదని విమర్శించారు.కాకతీయ టెక్స్టైల్ పార్క్,వరంగల్ నగరంలో అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ఈ బడ్జెట్లో నిధుల ప్రస్తావనే లేదని అన్నారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని వి బి జి రాంజీ అని పేరు మార్చి దానికి పెద్దగా కేటాయింపులు ఏమి చేయలేదని అన్నారు. ధరల తగ్గింపు, విద్యా వైద్య రంగానికి కేటాయింపులు లేవని విమర్శించారు.కేవలం ఈ బడ్జెట్ కార్పోరేట్ శక్తులకు అనుకూలంగానూ సామాన్య ప్రజానీకానికి బడుగు బలహీన వర్గాలకు అన్యాయం చేకూర్చే విధంగా ఉందని విమర్శించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు,కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## డ్రైన్‌లలో చెత్త వేయకుండా చూడాలి

### బట్టల బజార్ బీట్ బజార్ 29 వ డివిజన్‌లో పర్యటన

### నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

వరంగల్ సిటీ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



డ్రైన్ లలో చెత్త వేయకుండా చూడాల్సిన అవసరం ఉందని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. సోమవారం బీట్ బజార్, బట్టల బజార్ తో పాటు మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని రామన్న పేటలో మేయర్ క్షేత్రస్థాయిలో సందర్శించి రోడ్లు, డ్రైన్ ల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ రోడ్డు పనులను, డ్రైన్ ల నిర్వహణ తీరు తో పాటు కమర్షియల్ చెత్త సేకరణ తీరు ను అధికారులను అడిగి తెలుసుకొని మాట్లాడారు. ప్రతి రోజు రెండు సార్లు ఖచ్చితం గా కమర్షియల్ చెత్త ను సేకరించేలా చూడాలని, దుకాణదారులు రోడ్డు పై చెత్త ను వేస్తే పెనాల్టీ లు విధించాలని,డ్రైన్ లలో చెత్త వేయకుండా చూడాలని అన్నారు. డివిజన్ లో టెండర్ లు పూర్తి అయిన వివిధ పనులను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ రవికుమార్ డి ఈ మొజామిల్ సానిటరీ సూపర్ వైజర్ లు భాస్కర్ గోల్కొండ శ్రీను ఏ ఈ లు హరికుమార్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ 2025 మండల స్థాయి క్రీడలు ఆరంభం ఎంపీడీవో గీసుగొండ

గీసుగొండ ప్రభాతవార్త.



జిల్లా కలెక్టర్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ వరంగల్ ఆదేశానుసారం గీసుగొండ మండలంలో సీఎం కప్ 2025 క్రీడలు 04022025 రోజున 9గం : ఆరంభం అవుతాయని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కృష్ణవేణి తెలిపారు.మండల కమిటీ నిర్ణయం మేరకు గీసుగొండ మండలంలోని అన్ని గ్రామాలలో క్రీడలను నిర్వహించి గెలుపొందిన క్రీడాకారులను మండలంలో 0402 25 రోజున 9 గం: క్రీడలు నిర్వహించబడును. మండలంలోని క్రీడాకారులు గమనించగలరని ఎంపీడీవో తెలియచేశారు. సకాలంలో విచ్చేసి ఈ మండల స్థాయి క్రీడా పోటీలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.




## బీజేపీ అభ్యర్థులను గెలిపించండిదేశానికి రక్షణ కవచం బీజేపీ పార్టీ మాత్రమే

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా. వన్నాల వెంకటరమణ

వర్ధన్నపేట/వరంగల్ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త



దేశానికి రక్షణ కవచం లాంటిది భారతీయ జనతా పార్టీ అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ సామజిక వేత్త డా. వన్నాల వెంకటరమణ అన్నారు. సోమవారం వర్ధన్నపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆయన బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపల్ రెండోవ సాధారణ ఎన్నికల్లో భాగంగా 11 వ వార్డులో బీజేపీ వార్డ్ అభ్యర్థి పెద్దూరి రాజకుమార్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. బిఆరెస్ పదేళ్ళ అధికారంలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అమలు కానీ హామీలతో కాంగ్రెస్ అధికారాంలోకి వచ్చిందని ఈ విషయం ప్రజలు గమనించాలని కోరారు. ప్రజలను మోసం చేసే హామీలు, అమలుకు నోచుకోని హామీలు ఇవ్వడం బీజేపీ కి చేత కాదని దేశం కోసం, ధర్మం కోసం దేశానికే రక్షణ కోసం బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కొండేటి శ్రీధర్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి గుజ్జుల సత్యనారాయణ, మాజీ జడ్పీ వైస్ ఛైర్మన్ గజ్జెల శ్రీరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, రాష్ట్ర ఎస్సీ మోర్చ నాయకులు మహేందర్, జిల్లా నాయకులు మహేందర్ పటేల్ పాల్గొన్నారు.

## మీడియాపై దాడి బిఆరెస్ పిరికిపంద చర్య

### టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్

వరంగల్ సిటీ ఫిబ్రవరి 2 ప్రభాతవార్త

మీడియాపై దాడి ప్రజా స్వామ్యానికి, స్వేచ్ఛకు గొడ్డలి పెట్టులాం టీడీపీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ అన్నారు. ఇటీవల ఎబిఎన్ ఆంధ్రజ్యోతి విలేకరులపై కెమెరామెన్ లపై బి.ఆర్.ఎస్ నాయకులు వీధి రౌడీల్లాగా దాడిని వరంగల్ తూర్పు నియోజకవర్గం పాత్రికేయుల సమావేశంలో ఖండించారు. ప్రజలకు ప్రభుత్వానికి ప్రజా సమస్యలకు వారధిలా వ్యవహరించే మీడియాపై దాడి చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని వర్ణించారు. సిట్ అధికారులు కెసిఆర్ ని విచారించడానికి రావడం ఎలాంటి తప్పు కనపడటం లేదని కెసిఆర్ ఎలాంటి తప్పు చేయనప్పుడు బి.ఆర్.ఎస్ నాయకులకు భయం ఎందుకని ప్రశ్నించారు. ఫోన్ టాపింగ్ విషయంలో నిజా నిజాలు తెలంగాణ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గతంలో విలేకరులకు ఎలాంటి నోటీసులు ఇవ్వ కుండా అరెస్టు చేయలేదా అని గుర్తు చేశారు. కెసిఆర్ ని విచారిస్తే తెలంగాణ ఆత్మగౌరవం ఎలా దెబ్బతింటుందో అర్థం కావడం లేదు తెలంగాణ పేరు చెప్పుకొని ఇంకా ఎన్ని రోజులు పబ్బం గడుపుకుంటారని హేద్దేవా చేశారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పత్రికలే కాదు ఏ పత్రికైనా పాత్రికేయుని పై దాడి చేయడం తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిసస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తౌటం సంపత్ కుమార్, కాంద్రాతి రాజు, పోలేపాక సాయికుమార్, గై సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ పనుల పురోగతిపై సమీక్ష

- ప్రతీ ఒక్కరికి వందరోజుల పని కల్పించాల్సిందే
- అవసరమైన పనులు గుర్తించి వాటిపై దృష్టిసారించాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**జనగామ టౌన్, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :**

ఉపాధిహామీ పథకంకింద గ్రామీణ ప్రాంతాల్లో జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ వందరోజుల పని కల్పించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పనుల పురోగతిపైన అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పీడీ హోసింగ్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపీడీఓ, ఎంపీవో, ఏపిఓ లతో సోమవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ





ఉపాధిహామీ పనుల్లో వేగంపెంచాలని, నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఉపాధి పనుల కల్పనలో భాగంగా ఎక్కువ అవసరంగల పనులను గుర్తించి వాటిపైన దృష్టి సారించాలన్నారు. మండలస్థాయిలో ఎంపీడీఓలు టీప క్లస్టర్‌లా వారీగా మీటింగ్ పెట్టుకొని సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు భాగస్వామ్యం చేయాలన్నారు. రైతుల బీడు పొలాల అభివృద్ధి పనులు, పొలాలకు వెళ్లే బాటలు, చెరువులు, కుంటలలో పూడికతీత, కందకాలు తవ్వడం వంటి పనులను ఉపాధిహామీ పథకంలో చేర్చి ప్రతి గ్రామానికి 75మందికి తగ్గకుండ కూలీలతో పనిచేయించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లల్లో టాయిలెట్స్ నిర్మాణాలు కావాలని, కమ్యూనిటీ సోక్ పిట్స్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ లక్ష్యాలను సాధించాలన్నారు. మన జిల్లా మన నీరు 2.0లో భాగంగా తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టి వాటిని జెఎస్‌జెబీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖకు సంబందించిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వచ్చే వేసవికి తాగునీటి ఎద్దడి రాకుండా వెంటనే తగుచర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ ఈఈ లను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ వసంత, అదనపు డిఆర్‌డిఏ లు నూరుద్దీన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## పనులు ప్రారంభించిన సర్పంచ్ శ్రీధర్‌గౌడ్

**నర్మెట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :**



జీ రామ్ జీ ఉపాధి హామీ పథకాన్ని కూలీలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని నర్మెట మండలకేంద్రం సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్ తెలిపారు. మండలకేంద్రానికి చెందిన రైతు గాలి వెంకటయ్య వ్యవసాయ క్షేత్రం వద్ద వార్డుసభ్యులతో కలిసి సోమవారం సర్పంచ్ పనులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈజీఎస్ అధికారుల సూచనలతో అభివృద్ధిపనులను పూర్తిచేసుకుని లబ్ధిపొందాలని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కందకట్ల శ్రీధర్, ఉపసర్పంచ్ కొలెపాక స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ భూక్య రమేష్, వార్డుసభ్యులు, నిమ్మకంటి బాపిరాజు, కొలెపాక యాదగిరి, తుప్పుడు మహేష్, రాకేష్, సిబ్బంది ఇస్లావత్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పక్కా కార్యాచరణతో ప్రీపేర్ కావాలి

-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు పక్కా కార్యాచరణ పెట్టుకొని బాగా ప్రీపేర్ కావాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. స్టేషన్‌ఘనపూర్ లోని బాలుర సాంఘిక సంక్షేమ పాఠశాలను కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సోమవారం సందర్శించారు. ముందుగా పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు వారి ప్రిపేరేషన్ ఎలా జరుగుతుందని, ఇప్పటివరకు జరిగిన పరీక్షలలో ఎలా మార్కులు వచ్చాయని, ఎ సబ్జెక్టలను ఎంతవరకు చదవడం పూర్తి చేశారు తదితర వివరాలని అడిగి తెలుసుకున్నారు. సమయాన్ని వృధా చెయ్యవద్దని, ప్రతీ సబ్జెక్ట్‌పై పట్టుసాధించి మంచి మార్కులు తెచ్చుకొని జిల్లాకి మంచి పేరు తీసుకరావాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. అనంతరం కిచెన్ గదిలోకి వెళ్లి వంట సరుకులను, కూరగాయలని





పరిశీలించారు. మెనూప్రకారం భోజన తయారీ ఉండాలని, విద్యార్థుల ఆరోగ్యంపట్ల ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఘనపూర్ ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

- మున్సిపల్ ఎన్నికల పనులు పర్యవేక్షణ..:

స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సందర్శించి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించిన పనులను పర్యవేక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్డీవో, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, మున్సిపాలిటీ సిబ్బందితో ఎన్నికలకు సంబంధించి వివిధ విభాగాలకు నోడల్ ఆఫీసర్స్‌ను నియమించాలని సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసే నామినేషన్ సెంటర్‌ను సందర్శించి అధికారులకు పలుసూచనలను ఇచ్చారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్‌ని సందర్శించి అక్కడ నిర్వహించే డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్ల ఏర్పాట్లను పర్యవేక్షించి తగుజాగ్రత్తలను తీసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరం



**రఘునాథపల్లి, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :**

నేటి అత్యాధునిక డిజిటల్ యుగంలో ప్రతీమనిషికి ఆర్థిక అక్షరాస్యత ఎంతో అవసరమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనగామ చీఫ్ మేనేజర్ రాజేష్ చంద్ర అన్నారు. పీఎంశ్రీ ఆక్టివిటీస్‌లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖిలాషాపూర్ లో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. విద్యార్థులు స్థానిక బ్యాంకును సందర్శించిన అనంతరం పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ భారత రవీందర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజేష్ చంద్ర పాల్గొని విద్యార్థులకు బ్యాంకింగ్ కార్యకలాపాలపై అవగాహనా కల్పించారు. పొదుపు, అకౌంట్ ఓపెనింగ్, పాఠశాలకీర్తి బ్యాంక్ ఆవశ్యకత విద్యార్థులకు ఉపయోగపడే ప్రభుత్వ ఆర్థిక పథకాలు స్కాలర్షిప్స్ డిడి. చెక్ డెబిట్ క్రెడిట్ కార్డ్స్ తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఖిలషాపూర్ ఎస్‌బీఐ మేనేజర్ శైలజ. సిఎస్సి మేనేజర్ వీరన్న, కార్యక్రమం ఇంచార్జి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలీంపూర్ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :**

ఆలీంపూర్ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషిచేసి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని ఆలీంపూర్ గ్రామసర్పంచ్ పాకాల నాగలక్ష్మీ అన్నారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మామిడాల ప్రభాకర్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వార్డులకు ప్రతీ రోజు తాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది ఆయా వార్డులకు వెల్లినప్పుడు పరిసరాలు పరిశుభ్రంచేసి సంబందిత వార్డు



సభ్యుడి సంతకం తీసుకోవాలన్నారు. వీధీదీపాలు ఎక్కడ వెలగడంలేదో పంచాయతీకి పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది ఆయా వార్డులకు వెల్లినప్పుడు పరిసరాలు పరిశుభ్రంచేసి సంబందిత వార్డు సభ్యుడి సంతకం తీసుకోవాలన్నారు. వీది దీపాలు ఎక్కడ వెలగడం లేదో పంచాయతీకి సమాచారం అందించాలన్నారు. అంతే కాకుండా గ్రామంలో వాటర్‌ంట్ నడిపించే విధంగా కృషి చేస్తామన్నారు. ఇందుకు గాను త్వరలో గ్రామసభ ఏర్పాటు చేస్తామన్నారు. ఆయా వార్డుల్లో చెడిపోయిన బోరు మోటర్లను మరమ్మత్తు చేయిస్తామని అన్నారు. ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకూడదన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల్నె రేవతిగౌడ్, కారోబార్ మురళి, పంచాయతీ వార్డు సభ్యులు పోతుగంటి స్రవంతి, పర్వతం ఉప్పలయ్య, గందమల్ల నవనీత, పాకాల మధు, పాకాల బాలక్రిష్ణ, ఎలికట్టె గణేశ్, రాగీరు కుమారస్వామి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రతిభ వెలుగుకు క్రీడలు దోహదం



**బచ్చన్నపేట, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :**

గ్రామీణ ప్రతిభ వెలుగుకు సీఎం కప్ క్రీడలు దోహదం సీఎం కప్ క్రీడా పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహద పడుతాయని ఎంపిడివో మమతబాయి అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలను తహసీల్దారు హుస్సేన్, ఎస్ఐ హమీద్, ఎంఈవో వెంకట్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. గ్రామాల్లో ఎంతోమంది ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని, వారి ప్రతిభను చాటేలా విద్యార్థులు సీఎం కప్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ. మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి విద్యార్థులు మండలానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు, కట్కూర్ గ్రామసర్పంచ్ బల్లా రవిందర్, పీఈటీలు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క హుండీలో కోరికల చిట్టి వేసిన భక్తురాలు

**చిల్పూర్, ఫిబ్రవరి2 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం లింగంపల్లి సమ్మక్క సారలమ్మ జాతర హుండీ లెక్కింపులో ఓ భక్తురాలు తన జీవిత కోరికలు నెరవేర్చాలని కోరుతూ చిట్టీవేసింది. భక్తురాలు కి ప్రభుత్వ ఉద్యోగంతోపాటు తన ప్రేమికుడు శ్రీధర్‌తో వివాహం జరగాలని కోరుకుంటూ ఓ చిట్టీ రాయడంతోపాటు భక్తురాలు కోరిన కోరికలు తీరితే తోచినంత బంగారం అమ్మవార్లకు సమకూరుస్తానని చిట్టీలో పేర్కొనడంపట్ల పలువురు విస్మయం వ్యక్తంచేశారు.

# అభ్యాసన సామర్థ్యాలను పెంచేలా కృషి చేయాలి

చెన్నారావుపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుజన్ తేజ అన్నారు. మండలం లోని పాపయ్యపేట కాంప్లెక్స్ లో జరుగుతున్న ప్రైమరీ లెవల్ స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ ను జిల్లా అధికారి సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. అలాగే భోజెరువు పాపయ్య పేట ,నాయక్ పోడు కాలనీ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి మాట్లాడుతూ విద్య ప్రమాణాలు పెంచేలా కృషి చేయాలన్నారు కాంప్లెక్స్ సమావేశం లకు విధిగా హాజరు కావాలన్నారు. కాగా పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి, ఉత్తీర్ణత శాతం పెరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉల్లాస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సి. హెచ్. నాగేశ్వర రావు ,మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ పాపయ్య పేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బోయినపల్లి ప్రభాకర్‌రావు, రిసోర్స్ పర్సన్ లు బానోతు వెంకన్న ,రవి ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు నాగుల శ్రీనివాస్, రవీందర్, పూజారి సురేందర్, పత్తినర్సింహారెడ్డి, కట్టస్వామి, సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్,ఉమాదేవి, స్వామి, మాధవి ,పద్మ,ఈర్య,రమేష్ ,రాజు,ఆంజనేయులు,రామాచారి మరియు సీఆర్పీ లు బాలు,సంపత్, స్వామి పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపికైన గీతాంజలి విద్యార్థి

నర్సంపేట,ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు గీతాంజలీ డీజీ స్కూల్ విద్యార్థి గుగులోతు అక్షత్ ఎంపికైనందున విద్యార్థినిని పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు అభినందించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్‌జీఎఫ్ఐ అండర్ 14 సంవత్సరాల బాలుర రగ్బీ క్రీడా పోటీల్లో వరంగల్ జిల్లా రగ్బీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఉత్తమ ప్రతిభ కనబరచి వరంగల్ జిల్లా జట్టు ద్వితీయ స్థానం గెలుపొందడంలో కీలక పాత్ర పోషించి జాతీయ స్థాయి రగ్బీ క్రీడా పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ క్రమ శిక్షణ గల విద్యార్థులుగా అభివృద్ధి చెందడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతాయని, మా యొక్క పాఠశాలలలో విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో క్రీడలను కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి డీజీ స్కూల్ ప్రిన్సిపల్ కొత్తపల్లి ప్రవీణ్ కుమార్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు యాట రవికుమార్, మాదాసి అజయ్ కుమార్, వర్స అఖిల, మద్దెల సంధ్య , ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా కారనయదర్శి ఎలకంటి రాజేందర్ కార్మిక వర్గానికి పిలుపు ఇచ్చారు. ఈ సమ్మెలో కార్మికుల తో పాటు రైతులు కూలీలు మహిళలు యువకులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని కార్మిక వర్గానికి నైతిక మద్దతు ఇవ్వాలని కోరారు. సోమవారం అందుకు సంబంధించిన వాల్ పోస్టర్‌లను వారు ఆవిష్కరించారు. కార్మికులకు సంబంధించి ఏదైనా ముసాయిదాను తయారు చేసే ముందు భారతీయ కార్మిక సదస్సులు నిర్వహించి అందులో అభిప్రాయాలు తీసుకొని తయారు చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం అందుకు విరుద్ధమైనటువంటి పాలసీని ముందుకు తీసుకు వచ్చిందని దుయ్యబట్టారు రోజురోజుకు క్షీణిస్తున్నటువంటి ఆర్థిక వ్యవస్థ ప్రబలుతున్ననిరుద్యోగం సామాన్య ప్రజల ప్రజాస్వామ్య హక్కులపై పెరుగుతున్న దాడులు మైనార్టీలకు వ్యతిరేకంగా జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారాల నేపథ్యం లో సంఘాల ఏర్పరచుకునే స్వేచ్ఛను భావవ్యక్తీకరణ మరియు అసమతిని మరియు నిరసన తెలిపే హక్కు అన్ని ప్రజాస్వామ్య సంస్థలపై దాడులు చేస్తున్నదని ఆరోపించారు కనుక కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ లను తక్షణమే రద్దు చేయాలని అదేవిధంగా దేశానికి అన్నం పెడుతున్న అన్నదాత అయిన రైతులు వ్యవసాయ రంగంతీవ్ర సంక్షోభంలో ఉంది సంబంధించి మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని భారత రైతాంగం దేశ రాజధాని అయినటువంటి ఢిల్లీ సరిహద్దులను కేంద్రంగా చేసుకొని ఉధృతమైనటువంటి పోరాటాలను నిర్వహించింది ఆ పోరాటాల ఫలితంగా రైతు చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించినటువంటి కేంద్ర ప్రభుత్వం చట్టాలను రద్దు చేయకుండా వివిధ రూపాలలో అమలుకు పూనుకుందివిత్తన చట్టం 20 25 మూసాయిదా విద్యుత్ సవరణ బిల్లు 20 25 చట్టం 20 25 లను చట్టాలను ముందుకు తెచ్చారు ఇప్పటికే వ్యవసాయ రంగం సంక్షోభంలోనే ఉంది దీని ఫలితంగా ప్రజల జీవనోపాధి కోల్పోయి ప్రజలు పట్టణాలకు వలసలు పోవాల్సిన యొక్క స్థితి దాపురించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు నర్సంపేట డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు బరిగల కుమార్, గొర్రె ప్రదీప్, అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గట్టి కృష్ణ, ఐ ఎఫ్ టి యు నాయకులు మారపాక సుమన్, దండు కుమారస్వామి, మానగాని సుధాకర్, మారపాక వరుణ్, మానగాని అరుణ్, కీరమైన బిట్టు, కీరబోయిన అనిల్, పోలెబోయిన విక్రమ్, మారపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెడిటేషన్ కోర్సు పూర్తి

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) నర్సంపేటలో విద్యార్థుల మానసిక ఉల్లాసం, ఏకాగ్రత మరియు వ్యక్తిత్వ వికాసాన్ని లక్ష్యంగా ప్రారంభించిన మెడిటేషన్ (ధ్యానం) సర్టిఫికేట్ కోర్సు 30 రోజుల తర్వాత సోమవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు సమావేశంలో కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు తీవ్రమైన విద్యా, మానసిక ఒత్తిడులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ధ్యానం విద్యార్థులకు మానసిక ప్రశాంతతను అందించడమే కాకుండా, జీవితాన్ని క్రమశిక్షణతో ముందుకు నడిపించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ కోర్సులో పాల్గొన్న విద్యార్థులు నేర్చుకున్న ధ్యాన పద్ధతులను నిత్యజీవితంలో కొనసాగించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని విలువ ఆధారిత సర్టిఫికేట్ కోర్సులను కళాశాలలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలి

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమాలను ఖచ్చితంగా పాటించాలని ఇన్స్పెక్టర్ ముష్క శ్రీనివాస్ సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇతర పార్టీలను గాని, వ్యక్తులను గానీ కించపరిచే వాఖ్యలు చేయకూడదని మరియు డబ్బు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం ఎన్నికల చట్టాల ప్రకారం తీవ్రమైన నేరం నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల శాంతిభద్రతలకు, ఎన్నికల నిర్వహణకు భంగం కలిగించే ఏ ప్రయత్నం అయినా చట్టప్రకారం కఠినంగా వ్యవహరించబడుతుందన్నారు ఏదైనా బెల్ట్ షాపులు నడిపినా, మాదకద్రవ్యాలు వినియోగించిన, అమ్మినా, అసాంఘిక కార్యకలాపాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.




## ప్రతి రైతు ఎరువుల యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నర్సంపేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



ప్రతి ఒక్క రైతు ఎరువుల యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా వ్యవసాయ అధికారిణి అనురాధ అన్నారు. సోమవారం నర్సంపేట ప్యాక్స్ లో ఎరువుల యాప్ ద్వార యూరియా విక్రయాలను పరిశీలిచారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎరువుల యాప్ ఎలా ఉందీ అని అక్కడ ఉన్నా రైతులను అడిగితెలుసు కున్నారు. సెల్ ఫోన్ ఉపయోగించే ప్రతి రైతు ఎరువుల యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోని యూరియా బుక్ చేసుకోవాలన్నారు. ఫోన్ అందుబాటులో లేని రైతులు ప్యాక్స్ కానీ ప్రైవేట్ షాప్‌కి కానీ వారి ఆధార్ కార్డ్ తీసుకుని వెళితే అక్కడ ఉన్నా ఏఈవో కానీ వాలెంటర్ మీకు బుకింగ్ చేసుకోవడంలో సహాయం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, ఏఈవోలు త్రివేణి, వినయ్కర్ సొసైటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి గ్రామస్తుల చేయూత



ఖానాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఖానాపురం గ్రామానికి చెందిన తూనం శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందగా శోకసముద్రంలో ఉన్న కుటుంబానికి ఖానాపురం గ్రామస్తులు, యువత అండగా నిలబడి గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిధి రూ. 1,08001 రూపాయలను బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును స్థానిక సర్పంచ్ దాసరి రమేష్ గ్రామస్తులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్ అజహార్, వడ్డే రాజశేఖర్, జాకీర్ హుస్సేన్, డెంకల వెంకటేశ్వర్లు, మచ్చిక అశోక్ గంగాపురం రమేష్, ముడుసు రమేష్,వడ్డే వెంకటేష్, మర్రి రామస్వామి, బోడ దేవా, తరాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో సాదారణ సర్వసభ్య సమావేశం



ఖానాపురం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త

ఖానాపురం గ్రామపంచాయతీ సాధారణ సర్వసభ్య సమావేశం సర్పంచ్ దాసరి రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలను తీర్మానం చేశారు. గ్రామంలో ప్రతివారం శుక్రవారం అంగడి నిర్వహించాలని, ఇందులో కూరగాయలు, గొర్లు, బర్లు అమ్మకాలు కొనుగోలు జరిగేలా గ్రామస్తులు సహకరించాలని తీర్మానం చేశారు. సిసి రోడ్లకు ఇరువైపులా మట్టి లేకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే మట్టి తరలించి ప్రమాదాలను అరికట్టాలని తీర్మానం చేశారు. పైపులైన్ల లీకేజీలు లేకుండా ప్రజలందరికీ మంచినీటిని అందించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సుప్రజా ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు పల్నాటి నిర్మల, కామిశెట్టి లక్ష్మి శాఖమూరి ముఖేష్, గుండ్లపల్లి విజయ్, వేములపల్లి వెంకటప్రసాద్ రావు, చలికంటి మల్లికార్జున్, భూక్య స్రవంతి, ఈలపొంగు కొమురమ్మ, అరిఫా, తోటకూరి సంధ్య, ఎండి ఆజహార్, గుండ్లపల్లి మంజుల, జూనియర్ అసిస్టెంట్ రాములు బిల్ కలెక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

**30 వార్డుల్లో గెలుపుకొరకు**
**కాంగ్రెస్ శ్రేణులంతా**
**సైనికుల్లా పనిచేయాలి**
**సంక్షేమ పథకాలను**
**ఆయుధాలుగా చేసుకుని ప్రతి**
**ఇంటి గడపను తట్టాలి**
**18, 19, 30 వార్డుల**
**సీపీఐ,సీపీఐ(యం)పార్టీలు**
**బలపరిచిన కాంగ్రెస్ పార్టీ**
**కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు**
**కొరకు ఎమ్మెల్యే గండ్ర**
**సత్యనారాయణ రావు ప్రచారం**



భూపాలపల్లి, ఫిబ్రవరి02, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో సీపీఐ, సీపీఐ(యం)పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని భూపాలపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 18, 19, 30 వార్డులు ఎల్బీ నగర్, రెడ్డి కాలనీ, బానోత్ వీధి, సత్తార్ నగర్ కాలనీలల్లో సీపీఐ , సీపీఐ(యం)పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజుకుమార్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ముఖ్య నాయకులు మరియు ఆయా వార్డుల ఎన్నికల ఇంచార్జీ లతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులల్లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూపాలపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలని, అందుకు కాంగ్రెస్ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తోందని తెలిపారు. భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి ఇప్పటికే చేపట్టిన పలు కార్యక్రమాలను కొనసాగిస్తూ, మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు అత్యంత అవసరమని అన్నారు. ప్రజలకు మెరుగైన తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, పేదల సంక్షేమం వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేసినట్లయితే భూపాలపల్లి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్రంలో మున్సిపాలిటీలను పూర్తిగా నిరక్ష ్యం చేసిన పదేళ్ల పాలించిన వాళ్లకు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదన్నారు. బీఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీలకు సరైన నిధులు కేటాయించకపోవడం, అభివృద్ధి పనులను పూర్తిగా విస్మరించడం జరిగిందన్నారు. ఎన్నికలు వస్తే హామీలు ఇవ్వడం, తర్వాత వాటిని గాలికి వదిలేయడం బీఆర్ఎస్కు అలవాటుగా మారిందన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని పార్టీకి ఇప్పుడు ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి, మున్సిపాలిటీలను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు బీఆర్ఎస్ మోసపూరిత రాజకీయాలను గుర్తించి, అభివృద్ధి మరియు సంక్షేమానికి కట్టుబడి ఉన్న కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు.




## రేషన్ బియ్యాన్ని గ్రామంలోనే పంపిణీ చేయాలి

**తహసిల్దార్కు వినతి పత్రం ఇచ్చిన ఏఆర్ పల్లి సర్పంచ్ అశోక్**

చిట్యాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



రేషన్ బియ్యాన్ని తమ గ్రామంలో పంపిణీ చేయాలని మండలంలోని ఎలేటి రామయ్య పల్లి గ్రామ సర్పంచ్ కొడారి అశోక్ కోరారు. ఈమెరకు సోమవారం తహసిల్దార్ కు గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ గ్రామం గత ఆరు ఏళ్లుగా గ్రామపంచాయతీగా ఏర్పడిందని తెలిపారు.160 రేషన్ కార్డులు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికీ చిట్యాల మండల కేంద్రంలోని 26వ రేషన్ షాపు నుండి రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. తమ గ్రామానికి మండల కేంద్రం రెండు కిలోమీటర్ల వ్యత్యాసంలో ఉంటుందని, వృద్ధులు, వితంతువులు, కార్డుదారులు అనేక ప్రయాసాలకు ఓర్చి మండల కేంద్రం నుండి రేషన్ బియ్యాన్ని తీసుకు వస్తున్నట్లు వివరించారు. రేషన్ బియ్యం కోసం తమ గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గ్రహించి, గ్రామములో రేషన్ బియ్యం ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో కోరారు. స్పందించిన తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ రేషన్ బియ్యం పంపిణీ కోసం గది ఇప్పిస్తే తప్పకుండా గ్రామంలోనే రేషన్ బియ్యాన్ని పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తానని సర్పంచ్ అశోక్ కు హామీ ఇచ్చారు. అనంతరం నూతన సర్పంచిగా ఎన్నికైన కొడారి అశోక్ తహసిల్దార్ ను శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. చిట్యాల మాజీ ఎంపీటీసీ గుర్రపు తిరుపతి, గ్రామస్తులు ఏలేటి శ్రీనివాస్, మర్రి నరేష్, చింతల తిరుపతి, తదితరులు ఉన్నారు.

## సీఐ మల్లేష్ ను కలిసిన ఏ.ఆర్ పల్లి సర్పంచ్ అశోక్

చిట్యాల, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :



మండలంలోని ఏలేటి రామయ్య పల్లి నూతన సర్పంచ్ కొడారి అశోక్ సీఐ మల్లేష్ ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన వెంట టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, చిట్యాల మాజీ ఎంపీటీసీ గుర్రపు తిరుపతి, గ్రామస్తులు ఎ లేటి శ్రీనివాస్, మర్రి నరేష్, కొడారి కొమురయ్య, చింతల తిరుపతి, గోపాలపురం నాయకుడు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గండ్ర జ్యోతి

భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు పుల్లూరి రామయ్య పల్లి,గండ్రపల్లి, మంజూరునగర్ లో ప్రతి ఇంటికి వెళ్ళి బిఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి గండ్ర శోభా హరీష్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ !! భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ దొంగ హామీల ను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## కూతురు స్మారకార్థంగా విద్యార్థులకు సామగ్రి పంపిణి

**పేద పిల్లలకు సహాయం చేయడంలోనే తన**
**కూతురి ఆనందాన్ని వెతుక్కుంటున్న తల్లిదండ్రులు**

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాత వార్త:

మండలంలోని గుడిపహాడ్ గ్రామానికి చెందిన గంగాధరి లావణ్యారాజు దంపతుల కుమార్తె గంగాధరి వీక్షి త గత 4 సంవత్సరాల క్రితం మృతి చెందింది. కాగా వీక్షి త తల్లిదండ్రులు పేద విద్యార్థుల రూపంలో తన కూతురిని చూసుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రతి ఏటా తన కుమార్తె వర్ధంతి సందర్భంగా మండలంలోని గుడి పహాడ్, బంగ్లాపల్లి గ్రామాలలో గల అంగన్ వాడీ మరియు బంగ్లాపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో గల విద్యార్థులకు ప్లేట్స్, పండ్లు, పలకలు, బుక్స్, గేమ్స్ మెటీరియల్స్, భోజనాలను సమకూర్చుతున్నారు. తన కుమార్తె చనిపోయినప్పటి నుండి పేద విద్యార్థులకు సహాయం చేయడంలోనే దైవత్వం దాగి ఉందని, తన కుమార్తె చనిపోయి,ఈ విధంగా పేద విద్యార్థులకు న్యాయం చేసే విధంగా మాకు గొప్ప అవకాశాన్ని కల్పించిందని, మా కుమార్తె మరణం పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని వారు సంకల్పించారు. ఈ కార్యక్రమంలో గుడి పహాడ్ గ్రామ సర్పంచ్ కుమ్మరి సాంబయ్య, ఉప సర్పంచ్ బుర్ర సమ్మయ్య, మాజీ సర్పంచ్ పాశం స్వరూప, వార్డు మెంబర్ పాశం సమ్మయ్య, వేములపల్లి హెడ్మాస్టర్ ఒరుగంటి రవీందర్,



## ఇది వికసిత్ భారత్ బడ్జెట్

**బిజెపి సోషల్ మీడియాచింతకింది సురేష్**

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాత వార్త:



కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ అభివృది ధ్కి సహకరిస్తుందని, ఇది వికసిత భారత్ కు అనువైన బడ్జెట్ అని సురేష్ అన్నారు. ఈ బడ్జెట్ 140 కోట్ల మంది భారత ప్రజల శ్రేయస్సు కోసం అనేక కేటాయింపులు చేశారని 2047 విజన్ భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ఈ బడ్జెట్ సహకరిస్తుందని సురేష్ తెలిపారు. యువతకు ఈ బడ్జెట్లో అవకాశాలతో పాటు, రైల్వే బడ్జెట్ పెంపుతో పాటు ఈసారి తెలంగాణ రాష్ట్రానికి కేటాయింపులు ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మూడు హై స్పీడ్ రైలు రానున్నాయని, 33 జిల్లాలలో కొత్తగా బాలికలకు హాస్టల్ నిర్మాణానికి బడ్జెట్లో నిధులు కేటాయించడం సంతోషకరమైన విషయమని సురేష్ తెలిపారు. విదేశీ విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రాయితీ శాతాన్ని ఐదు శాతం నుంచి 2 శాతానికి తగ్గించడం వల్ల విదేశీ విద్యను ప్రోత్సహించడం వల్ల తెలంగాణ విద్యార్థులకు కూడా లాభం జరుగుతుందని అన్నారు. యువతకు మహిళలకు రైతులకు అందరికీ ఉపయోగపడేలా బడ్జెట్ను రూపొందించిన కేంద్ర ప్రభుత్వానికి మరియు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# టెట్ మినహాయింపు కోరుతూ ఛలో ఢిల్లీ

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలోని ఉపాద్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి కోరారు. టెట్ మినహాయింపును కోరుతూ ఈ నెల 5న ఛలో డిల్లీ కార్యక్రమాన్ని చేపట్టగా సోమవారం సంబందిత పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఉపాద్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, ఎన్‌పిఎస్, యుపిఎస్, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలన్నారు. ప్రాథమిక పాఠశాల



ఉపాద్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు కల్పించాలన్నారు. మహబూబాబాద్ నుండి ఢిల్లీలో నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమానికి భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉపాద్యాయ సంఘాల బాధ్యులు కవిత, శ్రీధర్, గీత, మురళీకృష్ణ, యాకుబ్, ప్రసాద్, బలాష్టి రమేష్, దేవెందర్‌రాజు, చరణ్‌సింగ్, హరినాయక్, రాములు, నాగరాజు, సుజాత, శ్రీనివాస్, సంజీవ, కుమార్, ప్రవీన్, బాలునాయక్, రాజశేఖర్, బావ్‌సింగ్, లింగారెడ్డి, బిక్షపతి, విజయ్‌కుమార్, లక్ష్మయ్య, శ్రీనివాస్, నరేష్, కృష్ణయ్య, వెంకటనారాయణ, వెంకటేశ్వర్లు, వీరబ్రహ్మం పాల్గొన్నారు.




## విబి జి రామ్ జి చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

**గార్ల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



అనేక సంవత్సరాలు పోరాడి సాదించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో విబి జి రామ్ జి చట్టాన్ని వ్యతిరేకిస్తూ వెంటనే ఉపాధిహామి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ డిమాండ్ చేశారు. సోమవారం గార్ల ఎంపిడివోకు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా హరినాయక్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌లో కార్మిక, కర్షకులకు బడ్జెట్‌లో నిధుల కోత విదిస్తూ కార్పోరేట్లకు అనుకూలమైన విదానాలు కేంద్ర బిజెపి ప్రభుత్వం అవలంభిస్తుందని మండిపడ్డారు. విబి జి రామ్‌జి చట్టం, విద్యుత్ సవరణ చట్టం, లేబర్ కోడ్‌లు రద్దు అయ్యేవరకు ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. రాజేష్, మోహన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ ఒలంపియాడ్‌లో సత్తాచాటిన శ్రీచైతన్య విద్యార్థులు

**మహబూబాబాద్ టౌన్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు నాలెడ్జ్ అసిస్మెంట్ టెస్ట్ ఒలంపియాడ్‌లో జాతీయస్థాయిలో సత్తాచాటి 63మంది ఎంపిక కాగా 13వేల నగదు బహుమతులు, 28మందికి మెడల్స్, 22మందికి మెరిట్ సర్టిఫికెట్‌లు రాగా సోమవారం ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవంలో కవి, గాయకులు మా ఊరి మల్లేష్ హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు అదజేశారని ప్రిన్సిపల్ మదార్ తెలిపారు. ఈ సందర్భంగా గాయకుడు మల్లేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఏదో ఒక టాలెంట్ ఉంటుందని, దానిని గమనించి సాధన చేస్తే విజయం మీ సొంతం అవుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్, కోఆర్డినేటర్లు జయరాజు, కృష్ణారావు, పార్వతి, గౌతమిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ నరేష్, మల్లేశం, ప్రవల్లిక, షహనాజ్, సుధాకర్, పిఈటి యాకయ్య, ఉపాద్యాయులు కుమారస్వామి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## నవ్వు ఒక దివ్య ఔషదం

**బయ్యారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

నవ్వు ఒక దివ్య ఒషదం. ఇది శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. ప్రతి రోజు కనీసం 10-15నిమిషాలు మనస్పూర్తిగా నవ్వడం వలన ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయని, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. నవ్వు వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, నవ్వినప్పుడు శరీరం ఎండార్పిన్లను విడుదల చేస్తుంది. ఇవి ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్‌ను తగ్గించి మానసిక ప్రశాంతతను ఇస్తాయి. అధిక రక్తపోటును తగ్గించడంలో నవ్వు సహాయపడుతుంది. గట్టిగా నవ్వడం వలన కడుపు కండరాలు కదలికకు గురై కండరాల సడలింపుకు సహాయపడుతుంది. నవ్వు ముఖ కండరాలకు వ్యాయామంలా పనిచేసి ముఖ సౌందర్యాన్ని పెంచుతుంది. నవ్వకపోవడం వలన దీర్ఘకాలిక సమస్యలు వచ్చే అవకాశం ఉందని తద్వారా నవ్వడం అలవాటు చేసుకోవాలని, నవ్వు ఇతరులతో సామాజిక సంబందాలను మెరుగు పరుస్తుందని మానసిక వైద్యులు సైతం చెబుతున్నారు.



## మానుకోటలో ఘోర రోడ్డుప్రమాదం

**-ఒకరి మృతి**

**-చికిత్స పొందుతున్న ఇద్దరు యువకులు**

**మహబూబాబాద్ క్రైమ్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఇల్లందు-నర్సంపేట బైపాస్‌లో సోమవారం సాయంత్రం ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితె డోర్నకల్ మండలం పాతదుబ్బతండాకు చెందిన ముగ్గురు యువకులు చంటి, మహేందర్, శ్రీనివాస్‌లు ద్విచక్ర వాహనంపై ఉదయం ఇల్లందు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో జిల్లాకేంద్రంలోని నర్సంపేట-ఇల్లందు బైపాస్‌లో ద్విచక్రవాహనం, లారీ ఢీకొనడంతో మహేందర్ అనే యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. కాగా మిగిలిన ఇద్దరు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన సర్పంచ్ శాంతికిషన్‌నాయక్

**బయ్యారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రంలోని ముస్తాఫానగర్ అంగన్వాడి సెంటర్‌ను బయ్యారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడి సెంటర్లలో పిల్లలు, గర్భిణిలు, బాలింతలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ప్రభుత్వం అందించే పోషకాహారం, గ్రుడ్డు ఇస్తూ చిన్నపిల్లల బరువును చెక్ చేశారు. సెంటర్‌లో ఉన్న అన్ని పరిసరాలు చూసి అంగన్వాడి కార్యకర్త లలిత పనితీరును అభినందించారు.

## డాక్యాతండా రోడ్డు నిర్మాణం చేపట్టాలి

**గార్ల, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**



మండలంలో గోపాలపురం నుండి డాక్యాతండా వరకు బీటి రోడ్డు మంజూరు కాగా నాలుగు ఏళ్ల క్రితం కేవలం కంకర పోసి సదరు గుత్తేదార్లు రోడ్డు నిర్మాణాన్ని గాలికి వదిలేశారని కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు రామారావు అన్నారు. సోమవారం సంబందిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. స్పందించిన పంచాయతీరాజ్ డిఈ, కాంట్రాక్టర్ ప్రసాద్‌లు మున్సిపల్ ఎన్నికల కోడ్ ముగియగానే రోడ్డు నిర్మాణ పనులు చేపడుతామని హామి ఇచ్చారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**బయ్యారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:**

మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో మబ్బు వెంకన్న అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బయ్యారం సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి మబ్బు వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట చెరుకుపల్లి నరేందర్, మంగిలాల్, తొట్టి కృష్ణ, జాని, ఉపేందర్, నర్సయ్య, సుమన్, సతీష్, సాయికుమార్, సందీప్, అఖిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి దయాకర్ రావు పై కేసు నమోదు

**తొర్రూరు ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)**

ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా రోడ్డుపై రాస్తారోకో చేస్తూ వద్దని చెప్పిన పోలీసులు ల తో వాగ్వాదం చేసి నిరసన వ్యక్తం చేస్తూ రోడ్డుపై రాస్తారోకో చేస్తూ, ప్రజలకు ఇబ్బందులకు గురిచేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అతని అనుచరులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ పోలీసు ల విధులను ఆటంకపరిచి నిబంధనలను అతిక్రమించిన టీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి దయాకర్ రావు తో పాటు అతని అనుచరులు అయినటువంటి 33 మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు అతని అనుచరులు అయినటువంటి పసుమర్తి సీతారాములు మంగళంపల్లి శ్రీనివాస్, పల్లా సుందర్ రావు, కల్యాకోలను ప్రవీణ్ రాజు, లకావత్ సురేష్, ఈదురు ఐలయ్య, ధరావత్ గాంధీ నాయక్, బుర్ర శ్రీనివాస్, చామకూరి ఐలయ్య, పారుపాటి శ్రీనివాస్, రఘు కుమార్ మరికొందరు పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు



## అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి...

### పలువురు బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరికలు....

**తొర్రూరు ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త)**

తొర్రూరు మున్సిపాలిటీలోని వార్డులు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించుకోవాలని టిపిసిసి ఉపాధ్యక్షులు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు, మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు అధ్యక్షుడు జాటోతు రమేష్ నాయక్ ఆధ్వర్యంలో దస్రు తండా చెందిన భూక్య సూర్య, శత్రు, సోమ్లా, భాస్కర్, యాకూబ్, యాకు, విజయ్, రవి, రమేష్, బద్రు, వస్రం, రాజన్న, నరేష్, సురేష్, శీను లతోపాటు పలువురు టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.



అనంతరం కాంగ్రెస్ అభ్యర్థి బసనబోయిన ఐలమ్మ గెలుపు కోసం దస్రు, ఎర్ర సోమ్లా తండాలలో ఇంటింట ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు, వడ్డీ లేని రుణాలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని దేనిని అన్నారు.. ప్రజా ప్రభుత్వంలోనే మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే మున్సిపాలిటీ అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమం, పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. దస్రు, సోమ్లా తండాలోని సిసి రోడ్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామన్నారు. తొర్రూరు మున్సిపాలిటీలో 16 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, నాయకులు దొంగరి శంకర్, కోటేష్, బసనబోయిన రాజేష్ యాదవ్, వినోద్ యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాగారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**ఇనుగుర్తి, ఫిబ్రవరి 2, (ప్రభాతవార్త):**

మండలంలోని చిన్ననాగారం గ్రామంలో ఈజీఎస్ నిధుల ద్వారారూ. 15 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచి చెదుపాక సుజాత సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంతర్గత రోడ్ల నిర్మాణంతో గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ బైరు అశోక్ గౌడ్



మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి నిధులు విడుదల చేయనున్నట్లు ఎమ్మెల్యే మురళి నాయక్ తెలిపినట్లు చెప్పారు. గ్రామాన్ని అన్ని విధాలుగా ఐకమత్యంతో అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి తుమ్మనపల్లి సతీష్ చారి, జి పి కార్యదర్శి గండు అనిల్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు బైరు వెంకటేశ్వర్లు, మునిగంటి సరిత, నిడిగంటి చంద్రమోళి, ఎలుగలబోయిన శ్రీనివాస్ యాదవ్, బైరు వినయ్ గౌడ్, ముత్యాల సోమక్క, చెదుపాక సురేష్, నాయకులు చెదుపాక యాకయ్య, బైరు వెంకటయ్య బైరు శ్రీనివాస్, మునిగంటి రాజు చారి, గుండాల ధర్మయ్య, దాసరి ప్రకాష్, బత్తిని యాదగిరి, బైరు పటేల్ రవి, చెదుపాక వెంకన్న, మరద హరికృష్ణ, ముత్యాల వెంకన్న, చెదుపాక దర్గయ్య, ప్రగతి వెంకన్న, శేఖర్, భోజ్యా నాయక్, బత్తిని రాములు, నాయిని కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టాలి....

### అభ్యర్థులకు బీ-ఫారాలు అందజేసిన ఎమ్మెల్యే....

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి...

**తొర్రూరు ఫిబ్రవరి 02 (ప్రభాతవార్త)**

కాంగ్రెస్ ప్రభుత్వంలో తొర్రూర్ మున్సిపల్ చేసిన అభివృద్ధికి పట్టం కట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టి పి సి సి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు అన్నారు సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీలోని 16 వార్డులకు గాను 16 మంది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు పార్టీ బీ-ఫారాలను అధికారికంగా అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను గడపగడపకు తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.. తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన దృష్టికోణంతో ముందుకు సాగుతోందని, ప్రజల ఆశీర్వాదాలతో ఈ ఎన్నికల్లో అన్ని వార్డులలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ బలపరిచిన అభ్యర్థులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజల మద్దతు పొందాలని ఆకాంక్షించారు..కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడే పార్టీ అని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అదే నిబద్ధతతో పనిచేస్తుందని తెలిపారు. అభ్యర్థులందరికీ గెలుపొందాలని శుభాకాంక్షలు తెలిపారు..



## తొర్రూరు వార్త

## ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం : ట్రస్ట్ నిర్వాహకులు సమ్మయ్య

**నెల్లికుదురు, జనవరి 2, (ప్రభాతవార్త)**

మండలములోని నైనాల గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర సేవా సమితి ట్రస్ట్ నైనాల గ్రామంతో పాటు మండల వ్యాప్తంగా తమ సేవా కార్యక్రమాలను విస్తరించనున్నట్లు ట్రస్ట్ అధ్యక్షుడు ఒర్సు సమ్మయ్య తెలిపారు. సోమవారం నైనాల గ్రామంలో 102 సంవత్సరాల కురవృద్ధుడైన చట్ల ముత్తయ్య చనిపోవడంతో కుటుంబానికి సానుభూతి తెలుపుతూ చట్ల



లక్ష్మయ్య, చట్ల నరసయ్య గారిని పరామర్శించిన అనంతరం 25 కేజీల బియ్యాన్ని ట్రస్ట్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఒర్సు సమ్మయ్య అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఒర్సు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇంట్లో వ్యక్తి చనిపోయిన ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని ట్రస్ట్ తరవునుండి అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు చిర్ర శ్రీనివాస్ గౌడ్, దండంపెల్లి వెంకట సాయిలు, గ్రామ ఉప సర్పంచ్ పెరుమాండ్ల ఉపేందర్ , బత్తిని అజయ్ గౌడ్, శివార్ల నాగేష్ బాబు, ఏర్పుల బిక్షపతి, ఏర్పుల వేణు, ఏర్పుల సరేష్, శివార్ల కొమురయ్య, అల్లం వీరయ్య, చెట్ల రవీందర్ గారు, చట్ల వెంకన్న, చట్ల కృష్ణ, చట్ల కొమురయ్య, చట్ల యాకయ్య గారు పాల్గొన్నారు. కాగ వెంకటేశ్వర సేవ సమితి ట్రస్టు అందిస్తున్న సేవా కార్యక్రమాల పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## నూతన చట్టాల కోడ్ లను ఎత్తివేయాలి

**నెల్లికుదురు, జనవరి 2, (ప్రభాతవార్త)**

రైతులు కార్మికులకు వర్తించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ నూతన చట్టాలను ఎత్తి వేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆలకుంట్ల స్వామిలో పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఆటో కార్మికుల నిరసన, రైతులు కార్మికులు పై పెట్టిన కొత్త చట్టాలను నాలుగు లేవరు కోడ్ లను కేంద్రం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...భారతదేశంలో రోడ్డు ట్రాన్స్పోర్ట్ సేఫ్టీ యాక్ట్ డ్రైవర్లకి, క్లీనర్లకి ఆటో డ్రైవర్లకి ట్రాక్టర్ డ్రైవర్లకి అన్ని రకాల మోటర్ వాహనాల నడిపే డ్రైవర్లకి భద్రతా లేకుండా పోయిందన్నారు. ఫిబ్రవరి12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ ఆటో కార్మికుల నిరసన కార్యక్రమంలో బైరు భద్రయ్య పెదగాని వెంకన్న, తిరుమల ప్రవీణ్, భాను, సురేష్, భూక్య సికిందర్, హరిప్రసాద్, బైరు రవి, బత్తిని శ్రీధర్, భూక్య రాహుల్, భూక్య రాజేష్ తదితరులు పాల్గొన్నారు




## ఈనెల 4న యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో వైద్యశిబిరం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త) :**

డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌కు చెందిన రెనోవా హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 4న (బుధవారం) హనుమకొండ సుబేదారిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఉచిత వైద్య, ఆరోగ్య అవగాహనా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు విద్యార్థి సేవల విభాగం డైరెక్టర్ డా. వై. వెంకటేశ్వర్లు, కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. జ్యోతి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య అవగాహనా శిబిరాన్ని బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు, బి.ఆర్.ఏ.ఓ.యు స్టడీ సెంటర్ అభ్యాసకులు, పరిసర ప్రాంత నివాసితులు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

*గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి తీరని అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ డిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం గూడూరులో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేసారు. ఈమేరకు మండల కమిటి ఆధ్వర్యంలో బస్టాండ్




సెంటర్‌లోకి చేరుకున్న డిఎస్ఎఫ్ఐ శ్రేణులు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర కార్యదర్శి సాయికుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన వార్షిక బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 2.6 శాతం నిధులు మాత్రమే కేటాయించడం విచారకరమన్నారు. సమగ్రశిక్ష అభియాన్‌కు నిధులు కేటాయించినప్పటికీ ఆ పథకం లక్ష్యం నెరవేరే పరిస్థితి లేదన్నారు. కొఠారి కమీషన్ సిఫారసుల ప్రకారం దేశ జిడిపిలో 6 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలిన డిమాండ్ చేసారు. డిజిటల్ విద్య నిర్ణయాలు గ్రామీణ, పట్టణ విద్యార్థుల మధ్యడిజిటల్ డివైడ్‌ను మరింత పెంచుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డిఎస్ఎఫ్ఐ మండల, జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిఎ బకాయిలను వెంటనే చెల్లించాలి

*గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

సిపిఎస్ ఉద్యోగుల డిఎ బకాయిలను వెంటనే చెల్లించాలని టిఎస్‌సిపిఎస్‌ఇయు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రవిచంద్ర డిమాండ్ చేసారు. గూడూరులో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన



మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన డిఎలను వాయిదాల రూపంలో చెల్లించడం భాధాకరమన్నారు. ఇప్పటి వరకు డిఎ వాయిదాలు 60కి చేరాయని, దీని ప్రకారం బకాయిల మొత్తం సుమారుగా రూ.1200 కోట్లు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అందాల్సి ఉందన్నారు. ఫలితంగా ఆయా కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. ప్రభుత్వం ప్రతినెల విడుదల చేస్తున్న రూ.700 కోట్లలో ఈనెల తప్పనిసరి సిపిఎస్ బకాయిల చెల్లింపులకు కేటాయించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలో సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌సిపిఎస్‌ఇయు మండల భాధ్యులు పలువురు పాల్గొన్నారు.

## గూడూరులో రెండో విడత సిఎం కప్ క్రీడలు

*గూడూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త*

సిఎం కప్ రెండవ విడత మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం తహసిల్దార్ నాగభవాని, ఎంపిడిఓ సత్యనారాయణలు ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరగనున్న ఈ ఎంపిక ప్రక్రియలో గూడూరు, మచ్చర్ల, బొల్లెపెల్లి, మట్టెవాడ, పొనుగోడు, మర్రిమిట్ట, బొద్దుగొండ, అయోధ్యాపురం, మదనాపురం, భూపతిపేట, తీగలవేణి, దామరవంచ గ్రామాల నుండి క్రీడాకారులను మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్‌తో పాటు అథ్లెటిక్స్‌కు సంబంధించి వివిధ అంశాల్లో ఈ ఎంపిక ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, పిడిలు పాల్గొన్నారు.



## యూనివర్శిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా నిర్మల

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :*



యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా నిర్మల కాకతీయ విశ్వవిద్యాలయం పి.జి.కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా ఆంగ్ల విభాగ సహాయ ఆచార్యులు వి.నిర్మలను నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. ప్రస్తుత ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.నరసింహ చారి పదవి కాలం పూర్తీ కావటంతో ఈ ఖాళి ఏర్పడింది. నిర్మల ఒక సంవత్సరకాలం ఈ పదవిలో కొనసాగుతారు. 1992లో విశ్వవిద్యాలయంలో ప్రవేశించిన నిర్మల, విశ్వవిద్యాలయ పి.జి.కళాశాల నిర్మల్‌లో వసతి గృహ సంయుక్త సంచాలకులుగా, కళాశాల ప్రిన్సిపాల్‌గా, ఆంగ్ల విభాగ అధిపతిగా, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా కుడా పని చేశారు. నిర్మల 8 జాతీయ, 2అంతర్జాతీయ సదస్సులలో పత్రాలు సమర్పించారు, 3 యు.జి కోర్సులలో పుస్తకాలను రాసారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు నిర్మలను అభినందించారు.

## కేయూలో అండర్ గ్రౌండ్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ నెట్వర్కింగ్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయంలో రుసా (2.0)నిధులతో క్యాంపస్‌లోని సుమారు 10కిలోమీటర్ల మేర అండర్ గ్రౌండ్ ఆప్టికల్ ఫైబర్ కేబుల్ నెట్వర్కింగ్" కార్యక్రమానికి విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం కలిసి ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమాన్ని రూ.152.28 లక్షల అంచనా వ్యయంతో, బి.ఎస్.ఎన్.ఎల్ ద్వార అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు డాక్టర్ బి.రమ, డాక్టర్ ఎన్.సుదర్శన్, డాక్టర్ చిర్రా రాజు, ఆచార్య ఆర్. మల్లికార్జున రెడ్డి,ఆచార్య ఎన్. వాసుదేవ రెడ్డి, బి.ఎస్.ఎన్.ఎల్. జనరల్ మేనేజర్ ఎం.అరవింద్ కుమార్ డాక్టర్ బి.రమ, డాక్టర్ డి.రమేష్, ఇంచార్జ్ ఫైనాన్సు ఆఫీసర్ డాక్టర్ మొహమ్మద్ హబీబుద్దిన్‌తోపాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరయ్యారు.






## రైతు వేదికకు తాళం వేసిన రైతు

*గంగారం పీబ్రవరి 02,ప్రభాతవార్త*

రైతు వేదికకు తాళం వేసి ట్రాక్టర్ అడ్డం పెట్టిన సంఘటన గంగారం



మండలం కేంద్రం లో చోటు చేసుకుంది, గత కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన రైతు వేదికకు స్థలం ఇవ్వగ దానికి సంబందించిన రూపాయలను ఇప్పటి వరకు ఇవ్వకపోవడం తో నీతి అయోగిలో భాగంగా సోమవారం కేంద్ర ప్రభుత్వ బ్లాక్ ప్రత్యేక అధికారి టి కిరణ్ రెడ్డి గంగారం మండలం లో పర్యటించానున్నారని తెలుసుకున్న రైతు ట్రాక్టర్ అడ్డుపెట్టుకొని నిరసన తెలియజేసారు గ్రామస్థులు చోరువతో రైతుకు నచ్చజెప్పి ట్రాక్టర్ అడ్డుతొలగించారు

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

*కేసముద్రం, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త*

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని తెలంగాణ రాష్ట్ర 7బ్లాక్ ఖో ఖో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జల్లంపల్లి రామస్వామి కోరారు. కేసముద్రంలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో ఖో ఖో అసోసియేషన్



ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలలో రాష్ట్రంలోని 20 జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. 17 సంవత్సరాల బాలుర విభాగంలో మొదటి బహుమతి మెదక్, రెండవ బహుమతి నిర్మల్, మూడవ బహుమతి హైదరాబాద్ జట్లు గెలుచుకున్నాయి. 14 సంవత్సరాల బాలుర విభాగంలో నిజామాబాద్ మొదటి స్థానంలో నిలవగా, భద్రాద్రి కొత్తగూడెం రెండవ, మెదక్ మూడవ స్థానాలను సాధించాయి. 17 సంవత్సరాల బాలికల విభాగంలో నిజామాబాద్ జట్టు విజేతగా నిలవగా, హైదరాబాద్ రెండవ, నల్గొండ మూడవ స్థానాలను పొందాయి. 14 సంవత్సరాల బాలికల విభాగంలో మొదటి బహుమతి నిజామాబాద్, రెండవ బహుమతి నిర్మల్, మూడవ బహుమతి నిజామాబాద్ జట్లు గెలుచుకున్నాయి.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ సంజీవ్, సభ్యులు ప్రదీప్, రమేష్ కుమార్, నాగ శివాజీ, జల్లంపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ విభాగంలో చందులాల్‌కు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :*

ఇంగ్లీష్ విభాగంలో చందులాల్‌కు డాక్టరేట్ కాకతీయ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఇంగ్లీష్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జరుపుల చందూలాల్ కు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల డాక్టరేట్ అవార్డును ప్రకటించారు. "కల్చరల్ కాన్ఫ్లిట్ ఇన్ ద సెలెక్ట్ నావెల్స్ ఆఫ్ భారతి ముఖర్జీ అండ్ కిరణ్ దేశాయి" అనే అంశంపై ఇంగ్లీష్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ బి.దీపజ్యోతి పర్యవేక్షణలో తన పరిశోధన గ్రంథాన్ని పూర్తిచేశారు. డాక్టర్ చందులాల్ 20సంవత్సరాల నుండి యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో



అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తూ, పలు జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని పలు పరిశోధన పత్రాలను సమర్పించారు. డాక్టర్ చందులాల్‌ను అధ్యాపకులు, ఇంగ్లీష్ విభాగం పరిశోధకులు విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు.

# సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తవద్దు

**-దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్**

**-సరస్వతి అంత్య పుష్కరాలకు 30 కోట్ల బడ్జెట్..!**

**- 8 రోజుల్లో అంచనాలు సమర్పించాలని ఆదేశాలు..**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం సరస్వతి అంత్య పుష్కరాల ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ కమిషనర్ హరీష్, రాష్ట్ర ధార్మిక సలహాదారు గోవింద హరితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్ కు ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్



మాట్లాడుతూ..కాళేశ్వరంలో గత సంవత్సరం సరస్వతి పుష్కరాలు అంగరంగ వైభవంగా నిర్వహించామని, లక్షలాది మంది భక్తులు త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈ సంవత్సరం మే 21 నుండి నిర్వహించబోయే సరస్వతి అంత్య పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సరస్వతి అంత్య పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు 30.60 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. లక్షలాది భక్తులు అంత్య పుష్కరాలలో పుణ్య స్నానాలు ఆచరించడానికి వచ్చే అవకాశం ఉందని, భక్తుల సౌకర్యార్థం త్రాగు నీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహణతో పాటు విద్యుత్ సరఫరా, దేవస్థానం ప్రాంగణంలో భక్తుల క్యూలైన్ల ఏర్పాట్లు చేయాలని తెలిపారు. సరస్వతి ఆది పుష్కరాలలో చేపట్టిన శాశ్వత ప్రాతిపదిక పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ప్రసాదం కౌంటర్, రైలింగ్, సరస్వతి విగ్రహం వద్ద పెయింట్ వర్క్స్ గ్రానైట్ పరచడంఆర్చ్ ల నిర్మాణం, విద్యుత్ పనులు, పెయింట్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.లైన్ డిపార్ట్ మెంట్లతో సమావేశం నిర్వహించి అంత్య పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఏర్పాట్లు కావాలసిన శాఖ పరమైన మంజూరులను వెంట వెంట నే పూర్తి చేసి టెండర్ లను పిలవాలని పనులు మొదలుపెట్టి నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని ఆమె తెలిపారు. 8వ తేదీ వరకు అంచనా ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పి సంకీర్త్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతి రాజ్, దేవాదాయ, వైద్య, ఆర్అండ్బి, విద్యుత్తు, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో

# ఎక్స్ అఫిషియోల నుండి ఆప్షన్ తీసుకోవాలి

**-రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**-వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం పరోక్ష విధానంలో నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో ఎక్స్ అఫిషియోల నుండి ఆప్షన్ తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ



పరోక్ష విధానం ద్వారా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్య సభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకొని ఆప్షన్ ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సెక్షన్ 5, 20 ప్రకారం ఎవరైనా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్సీలు తాము ఎన్నికైన 30 రోజుల్లోపు ఏదో ఒక మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఆప్షన్ ఇచ్చి ఉండాలని, అలా కాకుండా ఇంతవరకు ఆప్షన్ ఇవ్వని పక్షంలో నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికలు అయిన 30 రోజుల్లో ఆప్షన్‌ను సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఫిబ్రవరి, 11 నుండి 14వ తేదీ లోపు నోటీస్ జారి చేసి ప్రజాప్రతినిధుల నుండి ఆప్షన్ తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ..జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు నిబంధనల ప్రకారం ఫిబ్రవరి, 11 నుండి 14వ తేదీలోపు నోటీసులు జారీ చేసి ఆప్షన్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపికకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**

**వరంగల్ కలెక్టరేట్ ప్రభాతవార్త: 2 ఫిబ్రవరి**

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీమతి రాణి కుముదిని ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక ప్రక్రియ, ఎక్స్ ఆఫీషియో సభ్యుల ఓటు హక్కు వినియోగం తదితర అంశాలపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా



రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడా చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం ఇవ్వకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎంపిక సందర్భంగా శాంతి భద్రతలకు భంగం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఎన్నికల ప్రవర్తన నియామావళి పూర్తిగా అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనల ఉల్లంఘనలకు తావు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా కౌన్సిలర్లకు, ఎక్స్ ఆఫీషియో సభ్యులకు ముందుగానే పూర్తి సమాచారం అందించాలని, పోలింగ్ నిర్వహణ నుండి లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకు ప్రతి దశను సక్రమంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు వరంగల్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ వాసుమతి తదితర అధికారులు

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి

**-పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం..**

**-ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం...**

**-రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపు**

కాటారం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త



రాష్ట్రంలో త్వరలో జరగనున్న కార్పోరేషన్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటితో గెలిపించాలని రాష్ట్ర ఐటీ. పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రజలను కోరారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

**-పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం..**

గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలోని పట్టణాలు, నగరాలు అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచాయని మంత్రి విమర్శించారు. మౌళిక సదుపాయాల కల్పనకు గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, కేవలం ప్రకటనలకే పరిమితమైందని ధ్వజమెత్తారు.

**-ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం...**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ముఖ్యంగా మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, సన్న బియ్యం పేదలందరికీ నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషణ్ కార్డులు మంజూరు అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్లు సొంత స్థలం ఉన్న పేదలకు ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు మరియు రేషన్ కార్డు కలిగిన అర్హులైన ప్రతి ఒక్కరికి 200యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని కావున ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకొని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. అభివృద్ధి పనులు కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి శ్రీధర్‌బాబు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఇజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, ధన్వాడ, మేడిపల్లి సర్పంచ్‌లు చీటూరి మహేష్ గౌడ్, గడవేని పవిత్ర-దేవేందర్ యాదవ్, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మాజీ సర్పంచ్ కారెంగల తిరుపతి గౌడ్, కామిడి వెంకట్ రెడ్డి, మజీద్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**-చిన్న తప్పులకు కూడా తావివవ్వద్దు..**

**-ఎన్నికల సిబ్బందికి రాహుల్ శర్మ దిశా నిర్దేశం**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



మున్సి పల్ ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియను సమర్థ వంతంగా, పారదర్శ కంగా నిర్వహించేం దుకు పిఓలు ఓపిఓల బాధ్యతలు అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పిఓ, ఓపిఓ విధులు నిర్వహించే సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులు నిర్వహించాలని సూచించారు.పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్, ఓటర్ల గుర్తింపు, బ్యాలెట్ బాక్సులు భద్రత, ఓటింగ్ ముగిసిన తర్వాత చేపట్టాల్సిన ప్రక్రియలపై సిబ్బందికి వివరించారు.ఎలాంటి చిన్న తప్పిదాలు చోటుచేసుకోకుండా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యాత్మక పరిస్థితుల్లో వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎన్నికల విభాగ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పిఓలు, ఓపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఏకాభిప్రాయం దిశగా మాజీ ఎమ్మెల్యే గండ్ర కార్యాచరణ

భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా భూపాలపల్లి మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రతి వార్డులో ఎక్కువ మంది పోటీ పడుతున్న నేపథ్యంలో, పోటీ చేస్తున్న అభ్యర్థులను ఏకాభిప్రాయం చేస్తూ, పార్టీ ఎవరికీ టికెట్ ఖరారు చేస్తారో వారిని అధిక మెజారిటీతో గెలిపించాలనే లక్ష ్యంతో భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జి,శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ , భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి,వరంగల్ జిల్లా జడ్పీ మాజీ చైర్పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కార్యాచరణ చేపట్టారు.ఈ సందర్భంగా పార్టీ ఆశావాహులతో, నాయకులు, ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేకంగా సమావేశమై పార్టీ శ్రేయస్సే ముఖ్యమని, వ్యక్తిగత అభిప్రాయాలకన్నా బిఆర్ఎస్ విజయం లక్ష ్యంగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. టికెట్ రాని వారు కూడా నిరాశ చెందకుండా పార్టీ నిర్ణయాన్ని గౌరవిస్తూ ఎన్నికల ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని సూచించారు. బిఆర్ఎస్ హయాంలో భూపాలపల్లిలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లి,కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రతి వార్డులో పార్టీ అభ్యర్థులను గెలిపించడమే లక్ష ్యంగా పనిచేయాలని గండ్ర పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మున్సిపల్ ఎన్నికల ఆశావాహులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 28 వ వార్డులో టిఆర్ఎస్ టీబీజీకేస్ విస్తృత ప్రచారం

భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 28వ వార్డులో టీబీజీకేస్, బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి భోగం నరేందర్ కారు గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని మిలీనియం క్వార్టర్స్ లోని 28వ వార్డులో బి ఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారం చేయడం జరిగినది. కారు గుర్తుపై ఓట్లు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం చేయడం జరిగినది. ఈ యొక్క ప్రచారంలో టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ బడితల సమ్మయ్య, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవరకొండ మధు, వార్డు అధ్యక్షులు సాంబయ్య టీబీజీకే శ్రేణులు పాల్గొన్నారు.

## టీ2 క్వార్టర్స్ పరిశుద్ధ కార్మికుల ధర్నా

భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



భూపాలపల్లి టి 2 క్వాటర్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల ధర్నా వలన, క్వార్టర్స్ లలో మొత్తం చెత్తాచెదారం పేరుకుపోయింది. అక్కడ పనిచేసే సూపర్వైజర్ లేకపోవడం వలన, సూపర్వైజర్ ను వెంటనే నియమించాలని వారు భూపాలపల్లి జనరల్ మేనేజర్ ఆఫీస్ ముందర ధర్నా చేయడమైనది. ఈ పరిశుద్ధ కార్మికుల ఆ ధర్నా కి మద్దతుగా ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటర్ మరియు ఏడవ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి దుర్గం రవి తమ మద్దతు తెలియచేస్తూ, సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిచో టిటు క్వార్టర్స్ లో ఈ చెత్తాచెదారం పేరుకుపోవడం వలన వారు అనారోగ్యానికి గురవుతారని యాజమాన్యాన్ని కోరడం జరిగినది. యాజమాన్యం కూడా సానుకూలంగా స్పందించడమైనది.

## సౌమ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గాజుల సౌమ్య పద్మశాలి విధుల పట్ల ఒక నిబద్ధతతో క్రమశిక్షణతో నిజాయితీగా పని చేస్తూ ధైర్యంగా గంజాయి రవాణా చేస్తున్న వాహనాలను ఆపే ప్రయత్నంలో వెంబడించినప్పుడు దుండగులు కిరాతకంగా మానవత్వాన్ని మరిచి ఆమెపై నుండి వాహనము పోనిచ్చి ఆమె మరణానికి కారణమైన అహంకార దోపిడీ దార్ల అండదండలతో నడిచే గంజాయి స్మగ్లర్లను వెంటనే దొరకబట్టి వారికి మరణశిక్ష వేయాలని ఆ కుటుంబంలోని వారికి ప్రభుత్వ ఉద్యోగము ఇచ్చుకుంటూ ఒక కోటి రూపాయలు నష్టపరిహారంగా ప్రభుత్వం వెంటనే చెల్లించాలని మరియు దివంగత గాజుల సౌమ్య కు ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎలగొండ రాజేంద్రప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తవటం ప్రభాకర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అడ్డగట్ల శ్రీధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆడెపు సంపత్, గాదె రమేష్ జిల్లా ఉపాధ్యక్షుడు గోరంట్ల విక్రమ్ సేన, పట్టణ అధ్యక్షుడు నాని, జిల్లా అధికార ప్రతినిధి కూచన కిషన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## 18 వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థి ఇంటింటి ప్రచారం

భూపాలపల్లి, ఫిబ్రవరి 02, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 18 వ వార్డులో టిఆర్ఎస్ తరఫున పోటీకి దిగిన గ్యదంగి తిరుపతి ప్రచారంలో దూసుకుపోతున్నారు. టిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించడంతో తిరుపతి తన అనుచరులతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలతో వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. నిరంతరం వార్డులో అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడంలో ముందుంటానని చెబుతూ వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరుగుతున్నది.

## వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**-కుటుంబానికి సమయాన్ని కేటాయించాలి**

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం పాటు కర్తవ్య నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ హాజరై రిటైర్డ్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..పోలీసు సేవలు అత్యంత కఠినమైనవని, కుటుంబ సౌకర్యాలను పక్కనబెట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రత్యేకతగా పేర్కొన్నారు. అనేక ఒత్తిడులు, సవాళ్ల మధ్య విధులను సమర్థవంతంగా నిర్వహించిన రిటైర్డ్ అధికారుల సేవలు ప్రశంసనీయమని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఇకపై కుటుంబ సభ్యులతో మరింత సమయం గడిపి సంతృప్తికరమైన జీవితం గడపాలని సూచించారు.

–సన్మానితులైన అధికారులు : మైసయ్య సివిల్ ఎస్సై భూపాలపల్లి, పాపయ్య – హెడ్ కానిస్టేబుల్ (స్పెషల్ బ్రాంచ్ భూపాలపల్లి), శంకరయ్య – ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్, హెడ్ క్వార్టర్స్ భూపాలపల్లి.

ఈ సందర్భంగా రిటైర్డ్ అధికారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందజేసి, వారి విశిష్ట సేవలను ఘనంగా గుర్తించారు. ఈ సన్మాన కార్యక్రమం ద్వారా పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి గౌరవం లభించడమే కాకుండా, ప్రస్తుత పోలీస్ సిబ్బందికి కూడా ప్రేరణనిచ్చేలా ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ రత్నం, పోలీస్ సంఘం ప్రతినిధి మర్కాల యాది రెడ్డి, రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రంలో వరి నాటు వేసిన బయ్యారం వ్యవసాయ అధికారి

**రైతులు అధిక దిగుబడులను సాధించాలి**

**వ్యవసాయ అధికారి కే.రాజు**

బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 2.



బయ్యారం మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో కడియాల వెంకట్రావు వ్యవసాయ క్షేత్రం సందర్శించిన మండల వ్యవసాయ అధికారి ఏవో రాజు.వ్యవసాయ క్షేత్రంలో కూలీలతో వరినాట్లు వేసి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ వరి నాట్లు వేయడంలో మహారాష్ట్ర కూలీలు తనదైన శైలిలో వరి నాట్లు వేసి కాలి బాటలు విడిచిపెట్టడం జరుగుతుందని,దీని ద్వారా సస్యరక్షణ సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. వ్యవసాయ శాఖ ఎల్లప్పుడూ రైతులకు సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తూ శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని దీనిని రైతులు ఆచరించి అధిక దిగుబడులు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్తపేట వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకై సీసీ కెమెరాల ఏర్పాటు

**సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ**

బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 2.



బయ్యారం నుండి మహబూబాబాద్ వెళ్లే రహదారి వెంట లారీ ఆఫీస్ సమీపంలో కొన్ని రోజుల నుండి చెత్త చెదారం,కొబ్బరి బొండాల వ్యర్థాలను వేయడం వలన ప్రదేశం అంత దుర్వాసన వస్తుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు..దీనితో డంపింగ్ యాడ్ లో కాకుండా జన సంచారానికి దగ్గరలో చెత్త ఉండటం ప్రజలకి బాగా ఇబ్బందులు కలుగుతున్నాయని అందిన పిర్యాదుల మేరకు జగ్గుతండా సర్పంచ్ స్పందించి పంచాయతీ నుంచి పలుమార్లు చెప్పిన కూడా కొంతమంది చెత్త వేయడం వలన జన సంచారానికీ, పర్యావరణానికి ఇబ్బందిగా మారిందని అన్నారు.సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ,ఉప సర్పంచ్ గుంజ వీరాస్వామి ఆధ్వర్యంలో సిసి కెమెరాల ఏర్పాటు చేసి నిఘా పెట్టడం జరిగిందన్నారు. రోడ్డు పక్కన చెత్త వేసిన వాళ్ళను గుర్తించి పంచాయతీ ద్వారా పన్ను విధించబడునని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఉష,సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

బయ్యారం,ఫిబ్రవరి 2,ప్రభాతవార్త:

మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో మబ్బు వెంకన్న అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బయ్యారం సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి మబ్బు వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మనోధైర్యం కల్పించారు. ఆయన వెంట చెరుకుపల్లి నరేందర్, మంగిలాల్, తొట్టి కృష్ణ, జాని, ఉపేందర్, నర్సయ్య, సుమన్, సతీష్, సాయికుమార్, సందీప్, అఖిల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.